

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

నల్గొండ
యాదాద్రి
సూర్యాపేట

శుక్రవారం 14 నవంబర్ 2025 పేజీలు 8




- రైతులు ఆధునిక సాంకేతికతతో పాటు సాంప్రదాయ పద్ధతులను అనుసరించాలి
- ఉత్పత్తి నాణ్యతతో పాటు ఆదాయం కూడా పెరుగుతుంది
- నాణ్యత ప్రమాణాలతో వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలి
- నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

## సహజ వ్యవసాయం ద్వారా

# కల్తీలేని ఆహారం

**మునుగోడు,మేజర్ న్యూస్:**సహజ వ్యవసాయం ద్వారా కల్తీలేని , ఆరోగ్యకరమైన ఆహారం లభిస్తుందని, రైతులు ఈ పద్ధతిని అవలంబిస్తే నాణ్యతతో పంటలు పండుతాయని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు.గురువారం ఆమె మునుగోడు మండలంలోని కిష్టాపురం గ్రామంలో రసాయన ఎరువులు, పురుగుమందులు వాడకుండా యువ రైతు జక్కలి వెంకటేశ్ పండిస్తున్న సహజ పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె సహజ పంటలను ఏ విధంగా పండిస్తున్నారని అడిగి తెలుసుకున్నారు.ఈ పంటల వలన లాభాలు, పంటలు ఏ విధంగా ఉన్నాయి ,ఈ పంటలు కావలసిన సహజ ఎరువులు వంటి వివరాలు అడిగి తెలుసుకున్నారు.జీవామృతం జీవగణామృతం వాడతామని రైతు వెంకటేష్ చెప్పారు.సహజ వ్యవసాయం ద్వారా రైతుల ఉత్పత్తి వ్యయాలు తగ్గి, నాణ్యమైన పంటలు, పర్యావరణానికి హాని లేకుండా ఆరోగ్యకరమైన ఆహారం లభిస్తుందని, జిల్లాలో సహజ వ్యవసాయాన్ని ప్రోత్సహించాలని, రైతులు ఈ పద్ధతిని అవలంబిస్తే భూసారాన్ని కాపాడుతూ ఆరోగ్యకరమైన పంటలను ఉత్పత్తి చేయగలుగుతారని అన్నారు. సహజ పద్ధతిలో సాగు చేయాలనుకున్న రైతులకు సాంకేతిక సహాయం అందించాలని అధికారులకు సూచించారు.ఈనెల 22 న నల్లగొండ కలెక్టర్ కార్యాలయ ఆవరణలో ఉదయాదిత్య భవన్ లో సహజ వ్యవసాయంపై విజయరామ సహజ వ్యవసాయ నిపుణుల అవగాహనశిక్షణ కార్యక్రమం నిర్వహిస్తామన్నారు.రైతులు ఆధునిక సాంకేతికతతో పాటు సాంప్రదాయ పద్ధతులను అనుసరిస్తే, ఉత్పత్తి నాణ్యతతో పాటు ఆదాయం (మిగతా వార్త 2వ పేజీలో)

## ఆయిల్ ఫామ్ సాగుతో

# అధిక లాభాలు

- రైతులు ఆయిల్ ఫామ్ సాగు చేసేలా చూడాలి
- 2025-26 సంవత్సరానికి 3000 ఎకరాలు లక్ష్యం
- 50,918 రూపాయలు సబ్సిడీ ఇస్తున్న ప్రభుత్వం
- ఒక్కసారి మొక్క నాటితే నాలుగేళ్లలో పంట దిగుబడి
- అంతర పంటగా కూరగాయలు, పూలు , కంది,పెసర సాగు చేసుకోవచ్చు
- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



**సూర్యాపేట ప్రతినిధి, మేజర్ న్యూస్:** అధిక లాభాలు చేకూర్చేఆయిల్ పామ్ పంటను రైతులు సాగు చేసేలా చూడాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు.సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో గురువారం జిల్లాలోనిపిఎసిఎస్ ,అధ్యక్షులు, కార్యదర్శులు ఉద్యానవన శాఖ, వ్యవసాయ శాఖ, సహకార శాఖ అధికారులతో ఆయిల్ ఫామ్ సాగుపై సమావేశం నిర్వహించారు.భారత దేశం మలేషియా, ఇండోనేషియా, ఆగ్నేషియా దేశాల నుండి లక్ష కోట్లు ఖర్చుపెట్టి ఏడీబుల్ ఆయిల్ ను దిగుమతి చేసుకుంటున్నదని అన్నారు.తెలంగాణ రాష్ట్రంలోని 31 జిల్లాలలోని (మిగతా వార్త 2వ పేజీలో)

## వేధింపులపై ధైర్యంగా ఫిర్యాదు చేయాలి

## సూర్యాపేటఎస్పీ నరసింహ




వేధింపులకు, దాడులకు గురవుతున్న బాలలకు, మహిళలకు నైతికపరమైన, సామాజిక పరమైన భద్రత, భరోసా, ధైర్యం కల్పించడమే జిల్లా షీ టీమ్స్, పోలీస్ భరోసా సెంటర్స్ లక్ష్యమని ఎస్పీ నరసింహ అన్నారు. జిల్లా కేంద్రం లో జాతీయ రహదారి వెంట గల పోలీస్ మహిళా భరోసా సెంటర్, జిల్లా షీ టీమ్స్ కార్యాలయాలను గురువారం సందర్శించి రికార్డ్స్ ను పరిశీలించారు.

(పూర్తి వార్త 8వ పేజీలో)

## భక్తులకు ఇబ్బందులు కలగకుండా

# చర్యలు తీసుకోవాలి

యాదగిరిగుట్ట కార్యనిర్వహణాధికారి వెంకట్రావు



శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి దేవస్థానం గురువారం రో యాదగిరిగుట్ట నందు కార్యనిర్వహణాధికారి వెంకట్రావు అన్ని విభాగాల అధికారులతో సమావేశం నిర్వహించారు. కార్తీకమాసం ముగింపు వారాంతానికి సంబంధించిన ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించి పలు కీలక సూచ నలు, ఆదేశాలు జారీచేశారు. (పూర్తి వార్త 4వ పేజీలో)


సూర్య విలేకరులు కావలెను

నల్లగొండజిల్లాలో డిండి, దేవరకొండ రూరల్, మల్లెపల్లి, మిర్యాలగూడ, వేములపల్లి, మాడుగులపల్లి

సూర్యాపేట జిల్లాలో మోతే, అనంతగిరి, కోదాడ రూరల్

విలేకరులుగా పనిచేయుటకు ఆసక్తి ఉన్నవారు ఈ దిగువన ఉన్న ఫోన్ నంబర్‌కు సంప్రదించగలరు.

సంప్రదించవలసిన నెంబరు

దోసపాటి సత్యనారాయణ

ఉమ్మడి నల్లగొండ జిల్లా బ్యూరో - 9440137060

# రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్ష సమావేశం ఏర్పాటుచేయాలి

**పార్లమెంటులో చట్ట సవరణ చేయించాలి**
**42 శాతం రిజర్వేషన్లు అమలైన తర్వాతనే**
**స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి**
**బీసీ జేఏసీ చైర్మన్ చక్రహరి రామరాజు**



**నల్లగొండ ప్రతినిధి, మేజర్ న్యూస్:** నల్లగొండ జిల్లా కేంద్రంలోని హిందీ కాలేజ్ సమీపంలో గురువారం బీసీ జేఏసీ ఆధ్వర్యంలోబీసీలకు విద్యా,ఉద్యోగ, రాజకీయ రంగాల్లో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని కోరుతూ ధర్మ పోరాట దీక్ష ను చేపట్టారు.ఈ సందర్భంగా బీసీ జేఏసీ చైర్మన్ చక్రహరి రామ రాజు మాట్లాడుతూ రాజ్యాంగాన్ని సవరించడానికి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలపై వత్తిడి పెంచడానికి,తెలంగాణ రాష్ట్ర బీసీ జేఏసీ ఇచ్చిన పిలుపులో భాగంగా అష్టాంగ ఆందోళనలు నిర్వహించడం జరిగిందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే చొరవ తీసుకొని రాజ్యాంగబద్ధమైన రిజర్వేషన్లు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేసి,కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచాలన్నారు.రాష్ట్రంలో ఎన్నికైన బిజెపి ఎంపీలు బాధ్యత తీసుకొని 42 శాతం రిజర్వేషన్ల అమలు కొరకు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచి,వాటికి చట్టబద్ధత కల్పించే బాధ్యత తీసుకోవాలన్నారు.42 శాతం రిజర్వేషన్లు అమలైనతర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు జరపాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో సుంకరి మల్లేష్ గౌడ్,పిల్లి రామరాజు యాదవ్, బీసీ జేఏసీ వర్కింగ్ చైర్మన్ కేశ బోయిన శంకర్ ముదిరాజ్, బీసీ జేఏసీ కోఆర్డి నేటర్ నేలపట్ల సత్యనారాయణ,బీసీ జేఏసీ కో చైర్మన్ లు,కాసోజు విశ్వనాథం, నకిరేకంటి కాశయ్య గౌడ్,చిక్కుళ్ళ రాములు,జివాది ఇంద్రయ్య,పసుపులేటి సీతా రాములు,గోకి కార్ శంకర్, వాడపల్లి సాయిబాబా, బీసీ జేఏసీ ఆర్గనైజర్స్ గాంధారి వెంకటేశ్వర్లు,నల్ల సోమ మల్లన్న,సొల్లేటి రమేష్,నాగులపల్లి శ్యాంసుందర్,గంజి బిక్షమయ్య నేత,జెల్లా ఆదినారాయణ,కుడదల ఎల్లం రాజు,నల్ల మధు యాదవ్, చాగంటి రాములు,సింగారం మల్లయ్య ముదిరాజ్,బీసీ జేఏసీ సలహాదారులు కంది సూర్యనారాయణ, కొల్లోజు సత్యనారాయణ,గుంటోజు గోవర్ధన చారి, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాను డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దాలి

**డ్రగ్స్ నిర్మూలించేందుకు అన్ని శాఖలు కృషి చేయాలి.**
**పాఠశాలలో, కాలేజీలలోఅవగాహన కార్యక్రమాలు చేపట్టాలి**
**జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**



**సూర్యాపేట ప్రతినిధి మేజర్ న్యూస్:** సూర్యాపేట జిల్లాను డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు.గురువారం వీడియో కాన్ఫరెన్స్ హాల్లో డ్రగ్స్ నార్కోటిక్ పై జిల్లా ఎస్పి కే. నరసింహ తో కలిసి జిల్లా స్థాయి కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ డ్రగ్స్, మత్తు పదార్థాల వల్ల విద్యార్థుల జీవితాలు ఎలా పాడవుతున్నాయో తెలియజేసేలా పెద్దఎత్తునఅవగాహన కార్యక్రమాలను నిర్వహించాలన్నారు.మెడికల్ షాపులలో డ్రగ్ ఇన్స్పెక్టర్ తనిఖీలు చేపట్టాలని, ఎక్సైజ్ అధికారులు గుడుంబా, సారా, కల్తీ మద్యాన్ని నిర్మూలించాలని సూచించారు. జిల్లా విద్యాశాఖ అధికారి, ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి ,పోలీస్, రెవెన్యూ, మహిళా శిశు సంక్షేమ ,వైద్యశాఖలు సమన్వయం తో పాఠశాలలు, రెసిడెన్షియల్ స్కూల్లలో,హాస్టల్స్లో, కస్తూర్బా గాంధీ విద్యాలయంలలో తనిఖీ చేయాలని యాంటీ డ్రగ్స్ పై పాఠశాలలు, కళాశాలలు యూనివర్సిటీలలో పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. అదేవిధంగా అన్ని శాఖలు సమన్వయంతో పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ అన్నారు.జిల్లా ఎస్పీ కె. నరసింహ మాట్లాడుతూ సూర్యాపేట జిల్లాను డ్రగ్స్ రహిత జిల్లాగా మార్చేందుకు అన్ని శాఖలు సహకరించాలని, పోలీస్ శాఖ ఎక్కడ కార్యక్రమాలు నిర్వహించి మత్తు పదార్థాలు, డ్రగ్స్ పై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. యువతకు ఉజ్వల భవిష్యత్తు ఉందని, గంజాయి ,మత్తు పదార్థాలు లాంటి చెడు వ్యసనాలకి అలవాటు పడి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని తెలిపారు. పాఠశాలలు ,కాలేజీలలో నిఘా పెటాట్టలని, అలాగే విద్యార్థులు,టీచర్లతో ఆంటీ డ్రగ్ కమిటీ ఏర్పాటు చేయించాలని, ఇటీవల కాలంలో మత్తు పదార్థాలు ఈ- సిగరెట్స్, చాక్లెట్స్, లిక్విడ్ రూపంలో,అలాగే అల్ప్రాజులుం టాబ్లెట్స్ రూపంలో,సరఫరా చేస్తున్నారని ఇటువంటి సమాచారం ఎవరికైనా తెలిస్తే పోలీస్ శాఖ కు సమాచారం ఇచ్చే విధంగా అవగాహనకల్పిస్తున్నామన్నారు.నకిలీ లిక్కర్, నల్లబెల్లం,పట్టిక,అల్ప్రాజులం టాబ్లెట్స్ లాంటివి ఉపయోగించటం వల్ల మనుషులు మరణించడానికి కారణాలు అవుతున్నాయని, అలాంటి వాటికి జిల్లాలో ఆస్కారం లేదని, మత్తు పదార్థాలపై ఉక్కుపాదం మోకుటకు పోలీస్ శాఖ ఎల్లవేళలా కృషి చేస్తుందని ఎస్పీ అన్నారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కె సీతారామారావు, డిఎఫ ఓ సతీష్ కు మార్,డి ఆర్ డిఏ పిడి వి.వి. అప్పారావు, స్త్రీ, శిశు సంక్షేమ అధికారి నరసింహారావు, డీఎస్పీ ప్రసన్నకుమార్, అబ్కారి సూపరింటీండెంట్ లక్ష్మా నాయక్,డి పి ఓ యాదగిరి,డ్రగ్ ఇన్స్ పెక్టర్ సురేందర్, ఇంటర్మీడియట్ విద్యాధికారి భాను నాయక్, విద్యాశాఖ కోఆర్డినేటర్ రాంబాబు, అధికారులు, సిబ్బంది, పాల్గొన్నారు.

## దివీస్ చేస్తున్న సేవలు అభినందనీయం



**వలిగొండ, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని గోకారం జాలు కాలువ గ్రామంలో దివీస్ లేబరేటరీస్ లిమిటెడ్ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో హెల్త్ క్యాంపు కంటి వైద్య శిబిరం నిర్వహించారు ఈ వైద్య శిబిరం ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ ఎం వసంత ప్రారంభించారు. సుమారు 130 మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొని వైద్య పరీక్షలు చేయించుకున్నారు డాక్టర్ జయంత్ కుమార్ డాక్టర్ శివ విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు.అనంతరం వసంత మాట్లాడుతూ దివిస్ వారు గ్రామ అభివృద్ధికి తోడ్పాటు అందిస్తూ సీసీ రోడ్లు, మహిళా మండల్ భవనం నిర్మించారు అదేవిధంగా విద్యార్థిని విద్యార్థులకు నోట్ బుక్స్ స్కూల్ బ్యాగ్స్ అందజేశారు. విద్యార్థుల ఆరోగ్యం దృష్ట దివిస్ సౌజన్యం వారు హెల్త్ క్యాంప్ ఏర్పాటు చేయడం చాలా అభినందనీయమని అన్నారు ఈ కార్యక్రమంలో , ప్రధానోపాధ్యాయులు ఆర్ నగేష్ ఎల్ కృష్ణవేణి బి లింగయ్య ఉపాధ్యాయులు వైద్య సిబ్బంది దివిస్ ప్రతినిధులు బి గోపి సాయి కృష్ణ జి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## నీటి గుంటలో పడి రైతు దుర్మరణం

**కనగల్ మేజర్ న్యూస్.** నీటి గుంటలో పడి ఓ రైతు దుర్మరణం చెందిన సంఘటన గురువారం కనగల్ గ్రామంలో చోటుచేసుకుంది. ఎందుకు సంబంధించి అనగానే ఎస్సై రాజిరెడ్డి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన రైతు నక్కల శంకరయ్య ( 65) వడ్లను కాంటరేటుకు తన కుమారుని సాయంతో గురువారం తెల్లవారుజామున పొలం వద్దకు వెళ్లారు. అనంతరం రాజు తన తండ్రి శంకరయ్యను వడ్ల రాశి వద్దా ఉండమని చెప్పి అమ్మ గూడెం గ్రామానికి వెళ్లి వడ్లకాండం తీసుకోవాలి తీసుకెళ్లాడు. ఈ క్రమంలో పొలం వద్ద తండ్రి పంపించకపోవడంతో పిలుస్తూ చుట్టుపక్కల వెతుకు తుండగా పొలం పక్కన గల రోడ్డు గుంటలో శంకరయ్య పడిపోయి ఉన్నాడు. దీంతో రాజు పక్కనే ఉన్న హమాలీలను పిలవగా వారు వచ్చి శంకరయ్యను బయటకు తీశారు. శంకరయ్య అప్పటికే నీటి కుంటలో పడి ఊపిరి ఆడక మృతి చెందాడు. ఎస్సై రాజీవ్ రెడ్డి సిబ్బందితో కలిసి అక్కడికి వెళ్లి వివరాలను నమోదు చేసుకున్నాడు. పోస్టుమార్టం నిమిత్తం శంకర మృతదేహాన్ని నల్గొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడు కుమారుడు రాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## సహజ వ్యవసాయం ద్వారా కల్తీలేని ఆహారం

(మొదటి పేజీ తరువాయి)

కూడా పెరుగుతుందని కలెక్టర్ సూచించారు. ఇతర రైతులు కూడా సేంద్రీయ సాగు వైపు ఆకర్షితులై, దానిని ప్రోత్సహించాలని కోరారు.అనంతరం మండల కేంద్రంలో పాక్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి ధాన్యాన్ని పరిశీలించారు.కొనుగోలు కేంద్రాలకు నాణ్యత ప్రమాణాలతో వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని అధికారులను ఆదేశించారు.17 శాతం తేమతో,తాలు ,తరుగులేకుండా నాణ్యత ప్రమాణాలతో వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని, జాప్యం చేయొద్దని, వర్షం కూడా లేనందున తేమను పరిశీలించి రైతులకు మేలు జరిగే విధంగా ధాన్యాన్నివెంటనేకొనుగోలు చేయాల్సిందిగా ఆదేశాలుజారీ చేశారు. పత్తి కొనుగోళ్ల పై ఆమె మాట్లాడుతూ రైతులు 12 శాతం వరకు తేమ వచ్చిన తర్వాత స్లాట్ బుక్ చేసుకోవాలని అప్పుడు పత్తి కొనుగోలు లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఉండవని అన్నారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్,జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి వై.శేఖర్ రెడ్డి, పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్ గోపికృష్ణ , జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటేష్, జిల్లా సహకార అధికారి పత్య నాయక్, జిల్లా ఉద్యానశాఖ అధికారి పిన్నపురెడ్డి అనంత రెడ్డి,చండూరు ఆర్డీవో వందనపు శ్రీదేవి, మునుగోడు తహసిల్దార్ నేలపట్ల నరేష్, మండల అభివృద్ధి అధికారి గంగుల యుగంధర్ రెడ్డి, వ్యవసాయ సహాయక సంచాలకులు బి.వేణుగోపాల్, ఏపిఎం గోసుల భాస్కర్,ఆర్ఐ చింతనూరి వంశీ కుమార్, వ్యవసాయ విస్తరణ అధికారులు పాలకూరి యాదగిరి గౌడ్,నికిల్ ,మౌనిక మాజీ జడ్పీటీసీ జాజుల అంజయ్య గౌడ్,మాజీ ఎంపిటిసి భీమనపల్లి సైదులు పాక్స్ సిఈఓ సుఖేందర్,కిష్టాపురం గ్రామ పంచాయతీ కార్యదర్శి వెంకటేష్, రైతులు బోయ లింగస్వామి,వెంకటేష్ పాల్గొన్నారు.

## ఆయిల్ ఫామ్ సాగుతో అధిక లాభాలు

(మొదటి పేజీ తరువాయి)

భూములు ఆయిల్ ఫామ్ కు సానుకూలంగా ఉన్నాయని, తెలంగాణ ప్రభుత్వం 20 లక్షల ఎకరాల్లో ఆయిల్ ఫామ్ సాగు చేయాలని లక్ష్యంగా ఎంచుకొని ముందుకెళ్తుందని, జిల్లాలో ఇప్పటికే 5560 ఎకరాలలో ఆయిల్ పామ్ సాగు చేయడం జరిగిందని, 2025-26 సంవత్సరానికి 3000 ఎకరాలు లక్ష్యంగా ఎంచుకోగా, 2011 ఎకరాలను గుర్తించి, 1139 ఎకరాలకు సబ్సిడీ మంజూరు చేయగా 696 ఎకరాలలో ఆయిల్ పామ్ మొక్కలను నాటడం పూర్తి అయినదని స్పష్టం చేశారు.వరిలాంటి సాంప్రదాయ పంటలనుండి అధిక లాభాలను చేకూర్చే ప్రత్యామ్నాయ వాణిజ్య పంటల వైపు రైతులను మళ్లించేందుకు ప్రభుత్వం ఆయిల్ పామ్ సాగుకి ఎకరానికి .50,918 రూపాయలు సబ్సిడీ ద్వారా అందిస్తున్నదని ,ఒక్కసారి మొక్క నాటితే మూడు నుంచి నాలుగు సంవత్సరాల నుండే పంట దిగుబడి వస్తుందని, అలాగే అంతర పంటగా కూరగాయలు, పూలు , కంది,పెసర లాంటి పంటలు సాగు చేసి లాభాలు పొందవచ్చని తెలిపారు. తక్కువ శ్రమతో, తక్కువ నీటి వనరులతో,ఎక్కువ కాలం లాభాలు చేకూర్చే ఆయిల్ ఫామ్ సాగుపై ఆసక్తి ఉన్న రైతులకు క్షేత్రస్థాయిలో ఆయిల్ ఫామ్ తోటలకు తీసుకొని వెళ్లి అక్కడ రైతులకు సాగు కు అయ్యే ఖర్చు, శ్రమ, వచ్చే లాభాలపై అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు.వ్యాపారం, ఉద్యోగ రీత్యా ఇతర ప్రాంతాలలో నివసించే వారికి స్వగ్రామంలో భూములుఉంటే పామాయిల్ సాగు అనుకూలంగా ఉంటుందని ఆసక్తి ఉన్న అలాంటి వారిని గుర్తించి సాగు చేసుకునేలా అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ సంవత్సరం నుండి ప్రతి సహకార సొసైటీ పరిధి లో వెయ్యి ఎకరాల చొప్పున 47 వేల ఎకరాల్లో ఆయిల్ ఫామ్ సాగు చేసేలా రైతులను అవగాహన పరచాలని సొసైటీ అధ్యక్షులకు,కార్యదర్శిలకు కలెక్టర్ సూచించారు.రైతులు పండించిన పంటను నిలువ చేసేందుకు స్థలం ఉన్న పిఎసిఎస్ లు నాబార్డ్ ద్వారా రుణాలు తీసుకొని గోదాములు, షాపింగ్ కాంప్లెక్స్ లు నిర్మించుకోనివాటిని అద్దె ప్రతిపాదికన లీజుకిఇచ్చి రుణాలు చెల్లించుకోవాలని సూచించారు.తదుపరి హార్టికల్చర్ టెక్నికల్ అధికారి మహేష్ పి పి టి ద్వారా ఆయిల్ పామ్ సాగు కి సంబంధించిన అంశాలను వివరించారు.ఈ సమావేశానికి జిల్లా సహకార అధికారి ప్రవీణ్, ఉద్యానవన అధికారి నాగయ్య, వ్యవసాయ అధికారి నివేదిత,నాబార్డ్ డీడీఎం వినయ్ కుమార్, అసిస్టెంట్ రిజిస్టర్ అంజయ్య, పిఎసిఎస్ అధ్యక్షులు, కార్యదర్శులు,అధికారులు, సిబ్బంది, హాజరయ్యారు.

## బోరు బావి ఏర్పాటు అభినందనీయం

**చౌటుప్పల్, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని వలిగొండ రోడ్డు నందుగల శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయంలో అయ్యప్ప స్వాములు భక్తుల సౌకర్యార్థం కోసం పట్టణ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు బత్తుల విప్లవ్ కుమార్ తన సొంత నిధులతో బోరుబావిని వేయించారు. ఈ బోరు బావిని గురువారం మునుగోడు నియోజకవర్గ శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్, వైస్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, ఆకుల ఇంద్రసేన రెడ్డి, పబ్బు రాజు గౌడ్, మొగుదాల రమేష్,రామాలయ చైర్మన్ మురళి, పట్టణ అధ్యక్షుడు సుర్వి నర్సింహా, మండల అధ్యక్షుడు బోయ దేవేందర్, పెద్దగోనిరమేష్, పాక చిరంజీవి,మాజీ వార్డుకౌన్సిలర్లు నాయకులు పాల్గొన్నారు.

# లోటస్ టెంపుల్‌లో కొనసాగుతున్న పుష్కర వార్షికోత్సవాలు

**యాదగిరిగుట్ట, మేజర్ న్యూస్:** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట లోని శ్రీమణిద్వీపేశ్వరీ విశ్వజననీ పరాశక్తి పీఠం,శ్రీవాసవి కన్యకా పరమేశ్వరీ దేవాలయం లో పుష్కర వార్షికోత్సవాలు రెండవ రోజు అంగరంగ వైభవంగా జరిగాయి.రెండవ రోజు పుష్కర వార్షికోత్సవాల్లో భాగంగా గురువారం ఉదయం ఆలయంలో ప్రాతఃకాల పూజ,స్థాపితదేవతా పూజ,స్థాపిత దేవతా హోమ ములు,మూల మంత్ర హోమములు,మూల మంత్ర జపము,నవచండీ పారాయ ణములు నిర్వహించి శ్రీ సుదర్శన నారసింహ హోమము,శ్రీలక్ష్మీనరసింహ స్వామి వారి కళ్యాణ మహోత్సవం తీర్థ ప్రసాద వితరణ కన్నుల పండుగగా ఆలయ నిర్వాహకులు నిర్వహించారు. వేద మంత్రాలు,మంగళ వాయిద్యాల నడుమ ఘనంగా నిర్వహించారు..సాయంత్రం ప్రదోష పూజ మంగళ హారతి,అవధారయలు,మంత్ర పుష్పము,తీర్థ ప్రసాద వితరణ చేశారు..పూజల్లో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు..పలువురు భక్తులు భజనలు,భక్తి గీతాల పాల నలుచేశారు..రెండవరోజుపూజల్లో గౌరవఅధ్యక్షులు పొద్దుటూరినర సింహారావు, అధ్యక్షుడు బెజుగం వెంకట నర్సయ్య,కార్యనిర్వాహక అధ్యక్షులు పొద్దుటూరి



రాజేశ్వర్ రావు,ఉపాధ్యక్షులు బెజుగం శివకుమార్,ప్రధాన కార్యదర్శి ఉప్పల రమేష్,కోశాధికారి బచ్చు చండీశ్వర్,కార్యదర్శి ఉమ్మడి శ్రీనివాస్,భూపతి రాజు, రావూరి వెంకటేశ్వర్లు,కుంచకూరి మురళి,తిప్పిరిశెట్టి కృష్ణమూర్తి పాల్గొన్నారు.

## గిరిజన భూములు బలవంతంగా లాక్కోవడం సరికాదు



**తుర్కపల్లి, మేజర్ న్యూస్:** సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ చొక్ల తండాలో గ్రామ కుటుంబాల సర్వే నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ మాటా డుతూ,..బస్వాపురం ప్రాజెక్టు పనులు 90 శాతం నిర్మాణం పూర్తయిందని అధి కారులు చెబుతున్నా ఎందుకు నిర్వాసితులకు పూర్తి నష్టపరిహారం రైతులకు సాగు తాగునీరు అందించడంలో ప్రభుత్వం విఫలమైందని అన్నారు. సుమారు 16 సంవత్సరాల నుండి ప్రాజెక్టు పనులు ప్రారంభమైన నేటి వరకు ఎందుకు నిధులు కేటాయించలేదని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు గ్రామంలో భూ నిర్వా సితులు భూములు అమ్ముకోలేక పిల్లల పెళ్లిళ్లు చేయలేక అప్పులు కట్టుకోలేక నానాఅవస్థలు పడుతున్నారని సర్వే సందర్భంగా గ్రామస్తులు తెలిపారని అన్నారు మార్కెట్ రేటు వేరు రిజిస్ట్రేషన్ రేటు వేరు అని రైతులు రిజిస్ట్రేషన్ రేటు ప్రకారం భూములు కోల్పోతున్నారని అయినప్పటికీ నష్టపరిహారం ఇవ్వడంలో ప్రభుత్వం విఫలం అయ్యిందని2013 భూసేకరణ చట్ట ప్రకారం భూమికి భూమి ఇవ్వాలని భూ నిర్వాసితులకు ఇండ్ల స్థలాలతోపాటు ఇంది రమ్మ ఇండ్లు ఇచ్చి కట్టించి నిర్వాసితులను ఆదుకోవాలని లేనిపక్షంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముట్టడిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి పోతరాజు జహంగీర్ మండల కమిటీ సభ్యులు కొక్కొండ లింగయ్య తూటి వెంకటేశం గ్రామస్తులు మాజీ సర్పంచ్ భూక్య సరిత బుక్య రామ్ మోతిలాల్ బద్రు మీట్య భాస్కర్ సుగుణ బాబు సుశీల మంజుల తదితరులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి వర్ధంతి సభను జయప్రదం చేయాలి



**భూదాన్ పోచంపల్లి, మేజర్ న్యూస్:**భారత విప్లవోద్యమ అగ్రనాయకులలో ఒకరైన కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి ప్రతిఘటన పోరాటాన్ని నలుదిక్కుల వ్యాపింపజేశాడని,దున్నే వారికే భూమి నినాదం ను నిజం చేయడానికి దేశంలో ముఖ్యంగా గోదావరి లోయ తీరప్రాంతంలో,ఉమ్మడి ఖమ్మం,వరంగల్ తదితర ప్రాంతాలలో రైతాంగ,ఆదివాసీ పోరాటాలను నడిపాడన్నారు. కేంద్రంలో, రాష్ట్రంలో పాలక వర్గ పార్టీలు అనుసరిస్తున్న ప్రజా,రైతాంగ, కార్మిక వ్యతిరేక విధానాలను ఎండగడుతూపోరుసాగించాలని,అమరవీరుల ఆశయాలను సాధిం చాల్సి ఉన్నదని సీపీఐ ఎం.ఎల్ న్యూడెమోక్రసీ పోచంపల్లి పట్టణ కార్యదర్శి పగడాల శివ అన్నారు.గురువారం పోచంపల్లి లో నవంబర్ 19 న హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగే కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి 41 వ వర్ధంతి సభ గోడపత్రికలను ఆవిష్కరించారు.కార్యక్రమంలో పోతగల్ల నర్సింహా, ముత్యాలు, కొత్త బాబు యాదవ్, బొడ్డు కిషన్,గణేష్,నరేష్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ కళాశాలను ఆకస్మిక తనిఖీ



**సంస్థాన్ నారాయణపూర్. మేజర్ న్యూస్:** సంస్థాన్నారాయణపురం మండ లంలోని ప్రభుత్వ గురుకుల,జూనియర్ కళాశాలను, విద్యాశాఖ జిల్లా అధి కారి రమణి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. అనంతరం సర్వేల్, నారాయణపురం గురుకులం మోడల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించి ఉపాధ్యా యులను విద్యార్థుల చదువుల గురించి అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల ఆదర్శ శాతం పెంచాలని సిలబస్ పూర్తి చేసి స్టడీ అవర్స్ నిర్వహించాలని సూచించారు. అలాగే ప్రాక్టికల్స్ నిర్వహించి రాబోయే వార్షిక పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించాలని కళాశాల ప్రిన్సిపాల్ కు, అధ్యాపకులకు తెలిపారు.విద్యార్థుల చదువుల పట్ల మీరే బాధ్యత వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ మాతేశ్వరి, గిరిజన సంక్షేమ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ లింగస్వామి, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ దీప జోషి, తెలంగాణ రాష్ట్ర గురుకుల కళాశాల ప్రిన్సిపల్ సతీష్, కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎంపివో గా సుమలత



**నాగారం, మేజర్ న్యూస్:** నాగారంమండల ఎంపీడీవో కార్యాలయంలో నూతన ఎంపీవో గా జి.సుమలత బాధ్యతలు స్వీకరించారు.ఇక్కడ ఎంపీవో స్థానం గత కొన్ని నెలలుగా ఖాళీగా ఉన్నది.ఆమె ఇటీవలే వెలువడిన గ్రూప్ 2 ఫలితాలలో ఎంపీవో గా ఉద్యోగం సాధించి గురువారం నాగారం మండల లో బాధ్యతలు స్వీకరించారు.ఎంపీడీవో భీమ్ సింగ్ కు జాయినింగ్ ఆర్డర్ ను అందజేశారు.

## మండల పంచాయతీ అధికారిగా నాగరాజు



**నేరేడుచర్ల, మేజర్ న్యూస్:** నేరేడుచర్ల మండలం పంచాయతీ అధికారిగా ఇరుగంటి నాగరాజు గురువారం మండలపరిషత్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ మండల పంచాయతీ అధికారిగా పనిచేసిన హరి సింగ్ పదోన్నతి పై అనంతగిరి మండలానికి ఎంపీడీవో గా బదిలీఅయ్యారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే



**తుంగతుర్తి, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని బండ రామారం గ్రామానికి చెందిన రేగటి కలమ్మ బిక్షమయ్య దంపతుల ఆర్ వి ఎస్ కన్వెన్షన్ లో జరిగిన కుమారుని వివాహానికి ఎంఎల్ఏ మందుల సామెల్ హాజరై నూతన వధూ వరు లగూ యశ్వంతు ,రమ్యశ్రీ లను ఆశీర్వదించినారు. అనంతరం నూతన దం ఎ తులకు శుభాకాంక్షలు తెలిపినారు. కార్యక్రమంలో తుంగతుర్తి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్నతో పాటు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు దృష్టి సారించాలి



**చిట్యాల,మేజర్ న్యూస్:** జాతీయ రహదారిపై ప్రమాదాల నివారణకు జిల్లా పోలీస్ యంత్రాంగం దృష్టి సారిచిందని, అందులో భాగంగా వాహనదారులకు ప్రమాదాలపై అవగాహన కలగటం కోసం వినూత్న కార్యక్రమానికి పూనుకు న్నామని నల్లగొండ ఎస్పీ శరత్ చంద్ర పవర్ అన్నారు. చిట్యాల మండలం వెలిమినేడు వద్ద జాతీయ రహదారి 65 పై ప్రమాదాల నివారణ రోడ్డు పై వెళ్లే వాహన చోదకులకు కనిపించే విధంగా ఆక్సిడెంట్ ఐన వాహనాన్ని హోల్డింగ్ రూపంలో ఏర్పాట్లు చేశారు.ఈహోల్డింగ్‌ని డిఎస్పీ శివరాంరెడ్డి, సీఐ నాగరాజు, రవికుమార్ ల తో కలిసి ఆయన గురువారం ప్రారంభించారు. మీ వాహనం వేగంగా వెళుతుంది కానీ మీ జీవితం ఆగిపోతుంది అనే ఆలోచించదగ్గ కోటే షన్‌తో హోల్డింగ్ ఏర్పాటు చేశారు. ఈహోల్డింగ్ కిలోమీటర్‌నుంచి కనిపించే విధంగా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ అత్యధికంగా ప్రమాదాలు జరగడానికి అతివేగంతో పాటు హెల్మెట్ పెట్టుకోకపోవడం వలన ప్రమాదాలను నివారణకు చిన్నచిన్న జాగ్రత్తలు పాటిస్తే జీవితాలను కాపాడుకోవచ్చని అందుకోసం వాహనదారులను ఎప్పటికప్పుడు హెచ్చరించే విధంగా ఈ సైనింగ్ బోర్డులో ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు.

## మైనర్ డ్రైవింగ్ పై ప్రత్యేక డ్రైవ్



**హాలియా,మేజర్ న్యూస్:**నల్గొండ ఎస్పీ శరత్ చంద్ర పవర్ ఆదేశానుసారం, హాలియా పట్టణంలో 13,11, 2025న మైనర్ డ్రైవింగ్‌పై ప్రత్యేక డ్రైవ్ నిర్వ హించగా, మైనర్లు నడుపుతున్న 10 ద్విచక్ర వాహనాలను పోలీసులు సీజ్ చేశా రు. వాహనాలు పిల్లలకు ఇచ్చిన తల్లిదండ్రులను పిలిపించి కౌన్సెలింగ్ చేసి, మోటార్ వెహికల్ యాక్ట్ ప్రకారం చలానాలు విధించబడింది. తల్లిదండ్రులపై కేసు పెట్టవచ్చు అని ఎస్ఐ సాయి ప్రశాంత్ వివరించారు. పిల్లలకు వాహనాలు ఇవ్వకండి వారి భద్రత కోసం ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించండి.

# భక్తులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలి

## ఆలయ ఈవో వెంకటరావు



**యాదగిరి కొండ, మేజర్ న్యూస్:** శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి దేవస్థానం గురువారం రో యాదగిరిగుట్ట నందు కార్యనిర్వహణాధికారి వెంకట్రావు అన్ని విభాగాల అధికారులతో సమావేశం నిర్వహించారు. కార్తీకమాసం ముగింపు వారాంతానికి సంబంధించిన ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించి పలు కీలక సూచనలు, ఆదేశాలు జారీచేశారు. ఇట్టి ప్రోటోకాల్ వ్యవహారాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వచ్చే మూడు రోజులపాటు ఏజెంట్లు, రిఫరెన్స్ ప్రోటోకాల్‌లు పూర్తిగా నిషేధం చేయబడినవన్నారు. కేవలం అర్హత కలిగిన ప్రోటోకాల్ వ్యక్తులు నేరుగా వచ్చిన వి. ఐ. పి. లకు మాత్రమే, ముందుగా లేఖలతో అర్హత కలిగిన వారు వచ్చినవారికి మాత్రమే ప్రోటోకాల్ దర్శనం అనుమతించబడుతుందన్నారు. లేఖలేకుండా ప్రోటోకాల్ దర్శనం ఏ విధంగానూ అనుమతించరాదు. ఈ ఆదేశాలను ఏ విధమైన మినహాయింపు లేకుండా కఠినంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. సాధారణ భక్తులకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలియజేశారు.అలాగే శనివారం, ఆదివారం, సోమవారం రోజులలో భక్తుల రద్దీ అధికంగా ఉండనున్నందున సమగ్ర కౌడ్ మేనేజ్‌మెంట్ చర్యలు చేపట్టాలని సూచించారు. ఇందుకోసం సేవా సంఘాల వాలంటీర్ల సహకారం కూడా తీసుకోవాలని సూచించారు.ప్రధాన ఆలయంలో జరుగుతున్న సంప్రోక్షణ కార్యక్రమంపై భక్తులు సంతోషం వ్యక్తం చేయడం వల్ల, ఇంకా ఇద్దరు అర్చకులను నియమించి కార్యక్రమాన్ని మరింత విస్తరించాలని నిర్ణయించారు. అదే విధంగా శివాలయంలో ప్రతి సోమవారం జరుగుతున్న ప్రసాద వితరణ కార్యక్రమం ఎటువంటి మినహాయింపు లేకుండా కొనసాగాలని ఆదేశించారు. దేవాలయ పరిసర ప్రాంతాల్లో, డౌన్‌హిల్ ప్రాంతంలో ప్రైవేట్ ప్రకటనలు, ఫ్లెక్సీలు నిషేధించబడినందున, ఎటువంటి ఫ్లెక్సీలు అనుమతించకుండా తగు చర్యలు తీసుకోవాలన్నారు. దేవాలయానికి చెందిన భూములు, ఖాళీ ప్రదేశాలు ఆక్రమణకు గురికాకుండా కంపౌండ్ వాల్‌లు, బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.అనధికారికంగా ఏర్పాటు చేసిన షాపులు, స్టాళ్లు, ఇతర వినియోగాలు దేవాలయ పరిధిలో, ఖాళీ ప్రదేశాల్లో లేకుండా కఠిన చర్యలు తీసుకోవాలని కార్యనిర్వహణాధికారి ఆదేశించారు.భక్తులకు మెరుగైనసేవలు అందించుటకు ప్రసాద వితరణలో పరిమాణం పెంచి, నాణ్యత, రుచి మెరుగుపరచాలని సూచించారు.అలాగే దేవాలయానికి సంబంధించిన టెండర్లు, లీజులు పారదర్శకంగా, సమర్ధవంతంగా, పక్షపాతం లేకుండా నిర్వహించాలనీ, దేవాలయ నియంత్రణలో ఉన్న అన్ని షాపుల వద్ద ధరల వివరాలతో బోర్డులు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని ఆదేశించారు.కార్తీకమాసం చివరి వారాంతంలో దేవాలయానికి విచ్చేసే భక్తులకు సౌకర్యవంతమైన, ఆధ్యాత్మికంగా తృప్తికరమైన దర్శనానుభూతి కల్పించడానికి సిబ్బంది అందరూ పని చేయాలని ఆదేశించారు.

## జడ్పీహెచ్ఎస్ పాఠశాలకు బీరువా బహుకరణ



**గరిడేపల్లి, మేజర్ న్యూస్:** గరిడేపల్లి మండలం కల్మలచెరువు గ్రామంలో 1984- 1985 పదవ తరగతి పూర్వ విద్యార్థులు తాము చదువుకున్న పాఠశాలకు ఫర్నిచర్ రూపంలో 14 వేల రూపాయల డబల్ డోర్ బీరువాను ప్రధానోపాధ్యాయులు పిడమర్తి వీరబాబు కు అందించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు పిడమర్తి వీరబాబు మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి తోడ్పాటు అంది చిన పూర్వ విద్యార్థులకు ధన్యవాదాలు తెలియజేశారు ఇదేవిధంగా ఇంకా పూర్వ విద్యార్థులు పాఠశాల అభివృద్ధికి వారి సహాయ సహకారాలు అందించాలని పాఠశాల మౌలిక వసతులలో స్పోర్ట్స్ తదితరాలలో పాఠశాలకు సంబంధించిన వాటిలో గ్రామ ప్రజల సహాయ సహకారం కూడా అందించాలని కోరారు ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల పక్షాన కంబాలపల్లి వెంకటనారాయణ ఎడవెల్లి వెంకటరెడ్డి బహుమతిని అందించడం జరిగింది మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయులు పిడమర్తి వీరబాబు సార్ ఉపాధ్యాయులు తొగరువెంకటేశ్వర్లు సార్ జొన్నలగడ్డ రవి సార్ వెంకట్ రెడ్డి సార్ జగన్ సార్ పుష్పలత మేడం విజయ్ కుమారీ మేడం నాగయ్య సార్ సైదిరెడ్డి సార్ ఎల్లయ్య సార్ జ్యోతి విజయలక్ష్మి పాల్గొన్నారు.

## విద్యార్థులు క్రీడలలో రాణించాలి




**నాగార్జునసాగర్, మేజర్ న్యూస్:** విద్యార్థులు క్రీడలలో కష్టపడి ఇష్టపడి సాధన చేస్తే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని, ప్రతి విద్యార్థి చదువుతోపాటు క్రీడలలో రాణించాలని డాక్టర్ చక్రపాణి అన్నారు. నాగార్జున సాగర్ బీసీ స్కూల్ మైదానంలో నిర్వహించిన అండర్ 14 అండర్ 19 ఉమ్మడి జిల్లా క్రీడా పోటీల ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొని విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటుగా క్రీడలలో నిత్యం సాధన చేయాలని అన్నారు. తాను చదువుకున్న పాఠశాలకు అతిథిగా వచ్చి బహుమతులను అందజేయడం చాలా సంతోషంగాను, గర్వంగాను ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మధుసూదనా చారి ప్రిన్సిపల్ మునుగోడు, సిఓ ఈ రవికుమార్ సాగర్ బీసీ స్కూల్ ప్రిన్సిపల్, నితీష్, ఆంజనేయులు, మహేష్, ఏటిపి సంతోష్, డిప్యూటీ వార్డెన్ అజయ్ చంద్ర, ఉపాధ్యాయులు అధ్యాపకులు, కార్యాలయ సిబ్బంది కార్యక్రమంలో పాల్గొన్నారు.

## యూనియన్ బ్యాంక్ ఖాతాదారులు బీమా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి



**కోదాడ, మేజర్ న్యూస్:** యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లో సేవింగ్స్ ఖాతా కలిగిన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ బీమా పథకాలతో పాటు బ్యాంక్ తక్కువ ప్రీమియంతో అందించే బీమా ను సద్వినియోగం చేసుకోవాలని బ్రాంచ్ మేనేజర్ నారాయణ నాయక్ అన్నారు. గురువారం యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా ఖమ్మం క్రాస్ రోడ్ శాఖ లో ఖాతా కలిగి ఉన్న గుండు రవి ఇటీవల మరణించడంతో బ్యాంకు బీమా ద్వారా మంజూరైన 2 లక్షల రూపాయల చెక్కును నామిని అయిన భార్య గుండు శిరీష కు చెక్కును అందించి మాట్లాడారు. కేవలం 350 రూపాయలతో సంవత్సరానికి 2 లక్షల రూపాయల జీవిత బీమా పథకం అందుబాటులో ఉందని, సేవింగ్స్ ఖాతా ఉన్న ఖాతాదారులు 10 లక్షల రూపాయల వరకు తక్కువ ప్రీమియంతో భీమాను పొందగలగవచ్చునని ఈఅవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

## బీసీల ధర్మపోరాట దీక్ష



**భువనగిరి ప్రతినిధి, మేజర్ న్యూస్:** స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా పిసిసి డెలిగేట్ తంగేళ్ల పల్లి రవికుమార్ డిమాండ్ చేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ రాజ్యాంగంలో ఎస్సీ రిజర్వేషన్లకు రక్షణ కల్పించినట్టుగానే బీసీ రిజర్వేషన్లకు రాజ్యాంగ పరిరక్షణ కోసం బీసీల అంతా ఐక్యమై పోరాడాలని, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అంశాన్ని రాజ్యాంగంలోని (9) వ షెడ్యూల్లో చేర్చేలా పోరాటాలు చేయాలన్నారు. మన ఈ పోరాటంలో రాజ్యాధికారం కోసం బీసీలు అందరూ ఐక్యంగా ఉండాఅన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ వెంటనే అమలు చేయాలి. కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగ సవరణ చేసి బీసీలకు న్యాయం చేయాలి. అని పేర్కొన్నారు బీసీ నాయకులు ప్రముఖ న్యాయవాది బాబురావు సర్వీ శ్రీనివాసు అతికం లక్ష్మి నారాయణ గౌడ్ నర్సింహా చారి పిట్టల బాలరాజ్ గుమిడెల్లి రమేష్ అఖిలపక్ష పార్టీ నాయకులు బీసీ సంఘాల నాయకులు మేధావులు తదితరు పాల్గొన్నారు.

## క్షయ వ్యాధి నిర్మూలనకు కృషి చేయాలి..



**నూతనకల్, మేజర్ న్యూస్:** క్షయ వ్యాధి నిర్మూలనకు కృషి చేయాలని కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ఎల్ చరణ్ నాయక్ కోరారు. గురువారం మండల పరిధిలోని తాళ్లసింగారం గ్రామంలో టీబీ ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా టీబీ పరీక్షలు నిర్వహించారు.క్షయ వ్యాధిని త్వరగా గుర్తించి చికిత్సను ప్రారంభించాలని రెండు వారాలకు మించి దగ్గు,బరువు కోల్పోవడం,తెమడలో రక్తజీరలు, రాత్రి వేళల్లో జ్వరం ఉన్నట్లయితే వెంటనే పరీక్షలు చేయించుకోవాలని కోరారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉచితంగా టీబీ పరీక్షలు నిర్వహించి మందులు అందించడం జరుగుతుందని తెలిపారు.20 మందికి వైద్య పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది ఉషారాణి,సీతారామ్ రెడ్డి,ఆశాలు తదితరులున్నారు.

## న్యాయవాదుల నిరసన



**కోదాడ, మేజర్ న్యూస్:** నిర్మల్ కోర్టులో ఒక కేసులో నిందితులను కోర్టులో సరెండర్ చేసేందుకు కారులో తీసుకొస్తున్న న్యాయవాది అనిల్ కుమార్ కారుపై దాడి చేసిన పోలీసులను చట్టపరంగా శిక్షించాలని చర్యలు తీసుకోవాలని గురువారం కోదాడ బార అసోసియేషన్ ఉపాధ్యక్షుడు ఊయాల నరసయ్య ఆధ్వర్యంలో విధులు బహిష్కరించి నిరసన తెలిపారు. న్యాయవాదిని కులం పేరుతో దూషిస్తూ అతని కారును ధ్వంసం చేయడాన్ని ఖండించారు. ఈ నిరసనలో పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

## సీఎం సహాయ నిధి.. పేదలకు పెన్నిధి



**చౌటుప్పల్,మేజర్ న్యూస్ :**సీఎం సహాయ నిధి పేదలకు పెన్నిదని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, ఆకుల ఇంద్రసేన రెడ్డిలు అన్నారు.మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మండలంలోని 17 మంది లబ్ధిదారులకి సీఎం సహాయ నిధి చెక్కులని ఆయన పంపిణి చేశారు.కార్యక్రమంలో కాంగ్రెస్ నియోజకవర్గ సమన్వయకర్త పబ్బు రాజు గౌడ్,మాజీ ఎంపీపి తాడూరి వెంకట్ రెడ్డి,సింగిల్ విండో వైస్ చైర్మన్ చెన్నగోని అంజయ్య, రామాలయ చైర్మన్ బొబ్బిళ్ల మురళి,మొగుదాల రమేష్, మండల, పట్టణ అధ్యక్షులు బోయ దేవేందర్, సుర్వి నర్సింహా,వెల్గ సుజాత-రాజశేఖర్ రెడ్డి, అర్థ వెంకట్ రెడ్డి,పెద్దగోని రమేష్, జాల రమేష్,వీరమల్ల సత్తయ్య,వరకాంతం జంగారెడ్డి, గుండు మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# సూర్యాపేట రూరల్ పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ

## జాతీయ రహదారుల వెంట అక్రమాలను, ప్రమాదాలను నివారించాలి అక్రమ రవాణా నిరోధానికి ప్రణాళిక ప్రకారం పని చేయాలి



**సూర్యాపేట ప్రతినిధి, మేజర్ న్యూస్:** జిల్లా ఎస్పీ నరసింహ గురువారం సూర్యా పేట రూరల్ పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేసి పోలీస్ స్టేషన్ లో ఉన్న పలు రికార్డులను, పోలీస్ స్టేషన్ నిర్వహణ, పరిసరాలు, ఫిర్యాదుల నిర్వహణ, రిసెప్షన్ మేనేజ్మెంట్ మొదలగు అంశాలను పరిశీలించారు, పోలీస్ స్టేషన్కు వచ్చిన బాధితులతో మాట్లాడి ఫిర్యాదులను త్వరితగతిన పరిశీలించాలని ఎస్సైని ఆదేశించారు. జాతీయ రహదారి వెంట పటిష్టమైన నిఘా ఉంచి భద్రత పర్య వేక్షణ చేయాలని అసాంఘిక కార్యకలాపాలు అక్రమ రవాణా రోడ్డు ప్రమాదా లను పటిష్టంగా నిర్మూలించాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే వారి నుండి ఫిర్యాదులు స్వీకరించాలని, వారితో మర్యాదగా, గౌరవంగా నడుచు కోవాలని అన్నారు. ప్రతి ఫిర్యాదు పై వెంటనే త్వరితగతిన స్పందించి, ప్రాథమిక విచారణను వేగంగా నిర్వహించి బాధితులకు భరోసా కల్పించాలని ఆదేశించారు. ఫిర్యాదుల స్వీకరణ, కేసుల నమోదులో ఎలాంటి జాప్యం ఉండవద్దని సూచించారు. సంఘటనలపై, పిర్యాదులపై త్వరగా కేసులు నమోదు చేసి దర్యాప్తు వేగంగా చేయాలని అన్నారు. నేరస్తులకు శిక్షలు అమలైయ్యేలా నాణ్య మైన దర్యాప్తు చేయాలని అన్నారు, ప్రతి ఫిర్యాదు పై రసీదు ఇచ్చి పారదర్శకంగా విధులు నిర్వర్తించాలన్నారు. సిబ్బందికి ఎలాంటి సమస్యలు ఉన్న అధికారుల దృష్టికితేవాలని, జట్టుగా పనిచేయాలని సూచించారు. ఇసుక అక్రమ రవాణాలను కట్టుదిట్టంగా నివారించాలని ఎవరైనా అక్రమంగా ఇసుక రవాణా చేస్తే అలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బైండోవర్ చేయడం, వాహనాలను సీజ్ చేయడం లాంటి చర్యలు అమలు చేయాలని ఆదేశించారు. ప్రజలకు అందుబాటులోకి ఉండే విధంగా విజువల్ పోలీసింగ్ నిర్వర్తించాలి, డయల్ 100 ఫిర్యాదులకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. రాత్రిళ్ళు పెట్రోలింగ్ పకడ్బందీగా చేయాలని, జాతీయ రహదారి వెంట నిఘా ఉంచాలని సూచించారు. రోడ్డు భద్రత గురించి ప్రజలకు అవగాహన కల్పిస్తూ ప్రమాదాల నివారణకు కృషి చేయాలని కోరారు. ఎస్పీ వెంట రూరల్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్, ఎస్ఐనాయక్, స్టేషన్ సిబ్బంది ఉన్నారు.

## వివాహ వేడుకలకు హాజరైన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి



**చౌటుప్పల్, మేజర్ న్యూస్ :** మునుగోడు నియోజకవర్గ శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిమండలంలోని కైతపురం గ్రామ మాజీ సర్పంచ్ గోపి సుధాకర్ అన్న కుమారుడు, తుఫాన్ పేట గ్రామ సీనియర్ నాయకుడు కేశెట్టి జంగయ్య కుమారుడి, పట్టణ కేంద్రానికి చెందిన యువజన కాంగ్రెస్ నాయకుడు చింతకింది గణేష్ సోదరి, లింగోటం కి చెందిన న్యాయవాది జిల్లా రమేష్ కూతురూ ఆయా వివాహ వేడుకల మందిరంలో నూతన వధూవరులను శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్, వైస్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, ఆకుల ఇంద్రసేనారెడ్డి, మాజీ ఎంపీపీ తాడూరు వెంకటరెడ్డి,వైస్ ఎంపీపీ ఉప్పు భద్రయ్య,చెన్నగోని అంజయ్య,కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త పబ్బు రాజు గౌడ్, మండల పట్టణ అధ్యక్షులు బోయ దేవేందర్, సుర్వి నర్సింహ,మొగుదాల రమేష్, బత్తుల విప్లవ్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్ చట్టం చేయాలి



**వలిగొండ, మేజర్ న్యూస్:** బీసీలకు విద్య, ఉద్యోగ రాజకీయ రంగాలో42 శాతం రిజర్వేషన్ కల్పించాలని కోరుతూ వలిగొండ మండల కేంద్రంలో గురువారం బీసీ సంఘం జిల్లా నా యకుడు సాయిని యాదగిరి ఆధ్వర్యంలో ధర్మ పోరాట దీక్షను చేపట్టారు. ఈ దీక్షా శిబిరానికి అఖిలపక్ష పార్టీ లు ,వివిధ కుల సంఘాల సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేసే వరకు కేంద్ర ప్రభుత్వం పైన ఒత్తిడి తీసుకురావాలన్నారు. రానున్న కాలంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల పార్టీ సహాయ కార్యదర్శి ఎల్లంకి మహేష్, తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు శీలం స్వామి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కంకల కిష్టయ్య,బి.ఎస్.పి జిల్లా ఉపాధ్యక్షులు గుండు కృష్ణ గౌడ్, మండల అధ్యక్షులు సుక్క శ్రీకాంత్, టి యు జేఏసీ రాష్ట్ర నాయకులు గాజుల యాదగిరి, డి.ఎస్.పి జిల్లా నాయకులు రాకేష్, ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి సుద్దాల సాయికుమార్ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పల్లెర్ల రామచందర్,గంధమల్ల శ్రీనివాస్, మారగోని శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.

## గుర్రంపోడులో కుక్కల బెడద



**గుర్రంపోడ్, మేజర్ న్యూస్:** గుర్రంపోడ్ మండల కేంద్రంలో కుక్కల బెడద రోజు రోజుకు పెరిగిపోతూ ప్రజలను తీవ్రంగా ఇబ్బంది పెడుతోంది. రాత్రి వేళల్లో గుంపులుగా తిరిగే కుక్కలు గ్రామ వీధుల్లో భయాందోళన సృష్టిస్తున్నాయి. చిన్నపిల్లలు, వృద్ధులు బయటకు వెళ్లడానికి భయపడుతున్నారు. ఇటీవల కొన్ని చోట్ల పశువులపై, పిల్లలపై దాడులు జరిగిన ఘటనలు గ్రామస్థుల్లో ఆందోళనకు కారణమయ్యాయి. ముఖ్యంగా పాఠశాలలకు వెళ్ళే చిన్నారులు, ఉదయం వ్యాయామం చేసే యువత భయంతో బయటకు రావడాన్ని తగ్గించారు.ఇటీవల వాహనదారులు కూడా కుక్కల బెడద కారణంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రాత్రివేళల్లో రోడ్లపై అకస్మాత్తుగా కుక్కలు దూసుకొచ్చి వాహనాలను అడ్డు కోవడం, వెంబడించడం వంటి ఘటనలు చోటుచేసుకుంటున్నాయి. ఫలితంగా పలువురు ప్రమాదాలకు గురయ్యే పరిస్థితి నెలకొంది.గ్రామ ప్రజలు అధికారులువెంటనే స్పందించి కుక్కలను పట్టించేచర్యలు తీసుకోవాలని, ప్రజల ప్రాణాలతో పాటు వాహనదారుల భద్రతకూ రక్షణ కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు. కుక్కల బెడదను అదుపులోకి తీసుకొచ్చి గ్రామంలో శాంతి భద్రతలు కాపాడాలని గ్రామస్థులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## పేదలకు ఇంటి స్థలాలు ఇవ్వాలి



**ఆలేరు, మేజర్ న్యూస్:** భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఆలేరు మండల కమిటీ ఆధ్వర్యంలో కొలనుపాక భూ పోరాట సభ్యుల సమావేశం సిపిఐ పార్టీ కార్యాలయంలో జరిగింది.ఈ సందర్భంగా సర్వే నంబర్ 8లో ఉన్న ప్రభుత్వ భూమిని అర్హులైన పేదలకు ఇంటి స్థలాలుగా కేటాయించాలంటూ అనేకసార్లు భూ పోరాటాలు జరిపినప్పటికీ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందన్నారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేష్ మాట్లాడుతూ ఇంటి స్థలాలు పేదలకు కేటాయించేంతవరకు సిపిఐ పక్షాన పేదల కోసం నిరంతర పోరాటాలు కొనసాగుతాయని అన్నారు.సఈ కార్యక్రమంలో ఆలేరు మండల కార్య దర్శి చౌడబోయిన కనకయ్య,కొలనుపాక గ్రామ శాఖ కార్యదర్శి పొన్నబోయిన రవి,పోతు ప్రవీణ్,మోతే భవాని,సంపత్,యాదమ్మ,సుశీల,లక్ష్మి, ఉప్పలమ్మ,సరిత తదితరులు పాల్గొన్నారు.

## కాళోజి నారాయణరావు సేవలు చిరస్మరణీయం



**మోత్కూర్, మేజర్ న్యూస్:** తెలంగాణ కోసం తన రచన, పాటలతో నిరంతరం కృషి చేసిన ప్రజా కవి కాళోజి నారాయణరావు సేవలు చిరస్మరణీయమని బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ అన్నారు. గురువారం కాళోజి నారాయణరావు 23వ వర్ధంతి సందర్భంగా బీసీ రిజర్వేషన్ సాధన సమితి మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక శ్రీకాంత్ చారి చౌరస్తా వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీసీ రిజర్వేషన్ సాధన సమితి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి నోముల రమేష్ నేత, మండల నాయకులు అన్నందాసు సోమయ్య, బుంగ నవీన్, రేవల్లి రవి ప్రసాద్ ,గుంటి ఆనందం ,ఎస్ సతీష్, చింటూ, బన్ని, నందిస్, హరి, జశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యానవనం పనులకు శంకుస్థాపన



**చౌటుప్పల్, మేజర్ న్యూస్ :** పట్టణ కేంద్రంలోని 14 వ వార్డులో హెచ్ఎండిఏ నిధులు 1 కోటి 30 లక్షల వ్యయంతో అభివృద్ధిలో భాగంగా కంట మహేశ్వర స్వామి కాలనీ ఉద్యానవనంకు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఉద్యానవనం ఉదయాన్నే వ్యాయామశాలగా ఉపయోగపడుతుందని అన్నారు. వృద్ధులకు సేద తీరడానికి తోడ్పడుతుందని అన్నారు. చిన్నపిల్లలకు ఉల్లాసంగా ఉత్సాహంగా ఆటలు ఆడుకోవడానికి దోహదతాయని తెలిపారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్, వైస్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, ఆకుల ఇంద్రసేన రెడ్డి,్త పబ్బు రాజు గౌడ్,మాజీ వార్డు కౌన్సిలర్ విజయ-సతీష్, మొగుదాల రమేష్,మండల, పట్టణ అధ్యక్షులు దేవేందర్, నర్సిం హా, బత్తుల విప్లవ్,పాక చిరంజీవి,రామాలయ చైర్మన్ బొబ్బిళ్ల మురళి, వర్కల రవి, గీతా, సునీత, అనిత, లావణ్య, సత్తిరెడ్డి, కవితపాల్గొన్నారు.

## విద్యార్థులకు చెకుముకి టాలెంట్ పరీక్షలు



**మోత్కూర్, మేజర్ న్యూస్:** మోత్కూర్ లోని సోషల్ వెల్ఫేర్, కస్తూర్బా గాంధీ పాఠశాలలో జిల్లా జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో 8, 9,10 తరగతి విద్యార్థులకు గురువారం సైన్స్ చెకుముకి టాలెంట్ పరీక్షలు నిర్వహించారు. ఇండియన్ రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ డాక్టర్ జి లక్ష్మీనర్సింహారెడ్డి,జిల్లా జన విజ్ఞాన వేదిక అధ్యక్షుడు సూరోజు భాస్కరాచారి మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగివున్న నైపుణ్యాన్ని వెలికి తీయుటకు గాను ఈ పరీక్షలు ఎంతగానో దోహదపడతాయని, యావత్ ప్రపంచమే సైన్స్ పై ఆధారపడి ఉందని వివరించారు. సోషల్ వెల్ఫేర్ ఇంచార్జి ప్రిన్సిపాల్ మొలుకల స్వామి, పాఠశాల ప్రిన్సిపాల్ యాదమ్మ మాట్లాడుతూ జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఈ సైన్స్ టాలెంటు పరీక్షలు నిర్వహించటం ఎంతో అభినందనీయమని అన్నారు. అనంతరం బుజిలాపురం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సత్యనారాయణ అధ్యక్షతన చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉపాధ్యాయులు పోలినేని స్వామి రాయుడు జనవిజ్ఞాన వేదిక మండల కన్వీనర్ చేతరాశి అంజయ్య, పాఠశాల సిబ్బంది రమేష్, కల్పన, పి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# బుద్ధవనం అద్భుత నిర్మాణం: గుజరాత్ ఎంపీ కేసరిదేవ్ సిన్హా

**నాగార్జునసాగర్, మేజర్ న్యూస్ః**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నాగార్జునసాగర్‌లో నిర్మించిన బుద్ధవనం అద్భుత నిర్మాణం అని గుజరాత్ బిజెపి పార్లమెంట్ రాజ్యసభ సభ్యులు కేసరిదేవ్ సిన్హా ఝాల అన్నారు. బుధవారం రాత్రి నాగార్జునసాగర్ లోని బుద్ధవనాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా బుద్ధ చరిత వనంలోని బుద్ధుని పాదాల వద్ద బుద్ధ వందనం సమర్పించారు. అనంతరం మహాస్థూపం సమావేశం మందిరం లోని బుద్ధవనం విశేషాలు తెలిపే లఘు చిత్రాన్ని వీక్షించారు.వీరికి బుద్ధవనం ఎస్టేట్ ఆఫీసర్ రవిచంద్ర బుద్ధవనం విశేషాలను, వివరాలను తెలియచేసి బుద్ధవనం కండువాలతో సన్మానం చేసి బుద్ధవనం బ్రోచర్లను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మన దేశపు సంస్కృతితో పాటు చరిత్రలో ప్రాధాన్యత ఉన్న అంశాన్ని బుద్ధవనం ద్వారా పునర్ నిర్మించడం అభినందనీయమైన విషయమని అన్నారు. గౌతమ బుద్ధుని జీవితాన్ని కండ్లకు కట్టినట్లుగా బుద్ధ వనములో శిల్పాల ద్వారా చూపించడం గొప్ప విషయమని ఆయన అన్నారు. ఆయనతోపాటు నల్గొండ జిల్లా బిజెపి అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి, బిజెపి యువమోర్చా నాయకులు శాంతి స్వరూప్ వీరి వెంట ఉన్నారు.

## సూరాలదేవి చెరువుకు చేప పిల్లల పంపిణీ



గరిడేపల్లి, మేజర్‌న్యూస్ః గరిడేపల్లి మండలం రాయని గూడెం సూరాలదేవి చెరువులో చేప పిల్లలను పంపిణీ చేశారు. తెలంగాణ ప్రభుత్వం మత్స్య శాఖ ద్వారా మత్స్య సహకార సంఘాల చెరువులకు ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు ఆ కార్యక్రమంలో భాగంగా చేప పిల్లలు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, త్రిపురం అంజన్ రెడ్డి వర్కింగ్ ప్రెసిడెంట్ గుండు రామంజి మత్స్య సహకార సంఘం చైర్మన్ వాడపల్లి నరసయ్యతో చేప పిల్లలను సూరలచెరువు లో పోయటం జరిగింది ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీలు సందీప్ చాంద్ పాషా అధికారులు ఏవో ప్రీయతంఎంపివో ఇబ్రహిం కార్యదర్శి సునిత చేరువు సంఘం చైర్మన్ వాడపల్లి నరసయ్య మాజీ సర్పంచ్ దేవదానం అశోక్ మేకపోతుల వీరప్రసాద్ గ్రామపంచాయతీ సిబ్బంది కొండ సైదులు భాస్కర్ విశాఖ పాల్గొన్నారు.

## ఆంక్షలు లేకుండా పత్తిని కొనుగోలు చేయాలి



**మునుగోడు,మేజర్ న్యూస్**పత్తిని ఎలాంటి ఆంక్షలు లేకుండా పత్తిని కొనుగోలు చేయాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి గురుజ రామ చంద్రం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గురువారం మండల కేంద్రం లోని సిపిఐ కార్యాలయంలోవిలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సీసీఐ అధికారులు పత్తి తేమశాతం ఎక్కువఉందన్న పేరుతో రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ,కొర్రీలు పెట్టకుండా 20% తేమ ఉన్న పత్తిని కొనుగోలు చే యాలని కోరారు. రైతుకు ఎకరాకు 12 క్వింటాల పత్తిని కొనుగోలు చేయా లని, తేమ శాతం 20 వరకు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ మధ్యకాలం లో కురిసినఅకాల భారీవర్షాలకు పత్తి, వరిధాన్యం చాలాచోట్లదెబ్బతిన్నా యన్నారు. తేమ శాతం పేరుతో అధికార్లు కొర్రీలు పెడితే రైతులతో కలిసి రాష్ట్రవ్యాప్తంగా ధర్నా కార్యక్రమాలు చేపడతామని వారు డిమాండ్ చేశారు.

## గోద యాదగిరికి నివాళులర్పించిన బీర్ల



**యాదగిరిగుట్ట, మేజర్ న్యూస్ః** యాదగిరిగుట్ట పట్టంలోని గుండ్లపల్లి గ్రామంలో అమరజీవి కామ్రేడ్ గోద యాదగిరి 26వ వర్ధంతి సభ లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య పాల్గొన్నారు.ఈ సందర్భంగా యాదగిరి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం

## సూర్య స్లీప్ స్టోర్ ప్రారంభం



**చౌటుప్పల్, మేజర్ న్యూస్:** పట్టణ కేంద్రంలోని కంఠమహేశ్వర కాలనీ లో నూతనంగా నిర్వహకుడు పొలగోని వెంకటేష్ ఏర్పాటు చేసిన సూర్య స్లీప్ స్టోర్ ను గురువారం మునుగోడుశాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, ఆకుల ఇంద్రసేన రెడ్డి, నియోజకవర్గ కాంగ్రెస్ సమన్వయకర్త పబ్బు రాజు గౌడ్, మండల, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బోయ దేవేందర్, సుర్వి నర్సింహా,మాజీ వార్డు కౌన్సిలర్ సందగళ్ల విజయ-సతీష్, బొంగు జంగయ్య, బత్తుల విప్లవ్ కుమార్, లగ్గొని వెంకటేష్, షేక్ జావిద్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## ఆయిల్ ఫామ్ సాగుతో అధిక లాభాలు

**మునుగోడు,మేజర్ న్యూస్** :ఆయిల్ ఫామ్ సాగుతో అధిక లాభాలు వస్తాయని మునుగోడు మండల డివిజన్ ప్లాంటేషన్ ఆఫీసర్ ప్రసాద్ అన్నారు.గురువారం మండలంలోని పులిపలుపుల రైతు వేదికలో ఆయిల్ ఫామ్ సాగుపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించార. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎకరానికి 57 మొక్కలను నాటుకోవచ్చని, వరి కంటే ఎక్కువ లాభాలు పొందవచ్చని తెలిపారు. ఆయిల్ ఫామ్ సాగు చేసే రైతులకు ప్రభుత్వం తరుపున సబ్సిడీ వస్తుందన్నారు.డ్రిప్ పరికరాలు ఎస్సీ ఎస్టీ రైతులకు 100%, బిసి రైతులకు 90%, మరియు ఓసీ రైతులకు 80% రాయితీ వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పులిపలుపుల క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి మాధగోని నరసింహ గౌడ్ , ఎచ్ఈఓ శ్రీనివాస్ , పాక్స్ సిఈఓ పాలకూరి సుఖేందర్ సిబ్బంది నన్నూరి అశోక్ రెడ్డి, తాటికొండ లింగస్వామి, చంద్రశేఖర్ పతంజలి ఫీల్డ్ అసిస్టెంట్ స్వామి, యాదయ్య మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

## లక్ష్మీనరసింహుని ఘనంగా నిత్యపూజలు



**యాదగిరి కొండ, మేజర్ న్యూస్ః**గుట్ట పుణ్యక్షేత్రంలో గురువారం పంచ నారసింహులను ఆరాధిస్తూ చేపట్టిన నిత్య పూజలు ఆలయ ఆచారంగా కొనసాగాయి. వేకువ జామున సుప్రభాతం చేపట్టిన పూజారు గర్భాలయ ద్వారాలను తెరచి మూలవరులకు హారతినిచ్చి కొలిచారు. పాలతో నిజాభిషేకం నిర్వహించాక తులసీ పత్రాలతో అర్చన చేపట్టారు. మహాముఖ మంటపంలో అష్టోత్తరం, సువర్ణ క్రతువులు కొనసాగించారు. ఉగ్ర నరహరిని శాంతింప చేసేందుకు హెూమం నిర్వహించారు. లోక కళ్యాణార్థమై శ్రీ లక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం ఆలయ ఆచారంగా చేపట్టారు. గజవాహనంపై సేవా పర్వాన్ని నిర్వహించారు సాయంత్రం అలంకార జూడు సేవలు మంగళ వాయిద్యాలు, మంత్ర పటణాలతో మాడవీధులలో ఊరేగించారు. రాత్రి గర్భాలయంలోని స్వయంభులను కొలుస్తూ ప్రత్యేక ఆరాధన జరిపారు. దర్బారు సేవోత్సవంలో నిత్య ఆదాయం వెల్లడించారు.గురువారం వివిధ కైంకార్యాలలో 22,47,036/- ఆదాయం వచ్చినదని ఆలయ అధికారులు తెలిపారు.

## ఎస్‌జిఎఫ్ రాష్ట్రస్థాయి పరిశీలకులుగా కోనేటి గోపాల్



**బొమ్మలరామారం,మేజర్ న్యూస్:**రంగారెడ్డి జిల్లా పాఠశాల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో ఈనెల 14 నుండి 16 వరకు సికింద్రాబాద్ లోని జింఖానా మైదానంలో జరుగు పాఠశాల క్రీడల సమా ఖ్య 69వ తెలంగాణ రాష్ట్ర స్థాయి పాఠశాల క్రీడల అండర్ 17 బాల బాలికల అథ్లెటిక్స్ మీట్ కు బొమ్మల రామారం మండలం లోని మర్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వ్యాయామ విద్య ఉపాధ్యాయులు కోనేటి గోపాల్ టోర్నమెంట్ పరిశీలకులుగా నియామ కం అయ్యారని ప్రధానోపాధ్యాయురాలు పగిడిపల్లి నిర్మలజ్యోతి తెలిజేశారు. రాష్ట్ర పరిశీలకులుగా నియమితులైన కోనేటి గోపాల్ ను గురువారం జిల్లా విద్యా శాఖ అధికారి సత్యనారాయణ ఎం ఈవో రోజారాణి, ఎస్ జి ఎఫ్ జిల్లా సెక్రటరీ దశరథ రెడ్డి,అభినందించారు.

## ప్రధానోపాధ్యాయురాలికి ఘన సన్మానం



**నార్కట్ పల్లి, మేజర్ న్యూస్** మండల పరిధిలోని బ్రాహ్మణ వెల్లంల ప్రధానోపాధ్యాయురాలు వినత పదోన్నతి పై వెళ్లడంతో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు ఏర్పాటు చేసిన సన్మాన కార్య క్రమానికి కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు బత్తులఉషయ్య పాల్గొని ఆమె ను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ధర్మయ్య, పోషణ బోయిన యాదయ్య, హెడ్మాస్టర్ సరిత, నరేష్, శ్రీనివాస్, అంజయ్య, నాయకులు బుడిగే స్వామి, గుండ్లపల్లి రాములు,పున్న చంద్రశేఖర్, సోమనబోయిన లక్ష్మణ్,చిరుమర్తిఉపేందర్, గణేష్, మునగాల శ్రీకాంత్, రామోజీ మదనాచారి, సాయిరాం, పరశు రాములు, మేడి రేణుక పాల్గొన్నారు.

## బిసి జెఎసి ధర్మ దీక్ష పోరాటం



**మోత్కూర్, మేజర్ న్యూస్:** రాష్ట్ర బీసి జేఏసీ ఇచ్చిన పిలుపు మేరకు స్థానిక బిసి జెఎసి ఆధ్వర్యంలో గురు వారం హైస్కూల్ చౌరస్తాలో ధర్మ దీక్ష పోరాటం నిర్వహించారు. ఈ సందర్భంగా బిసి నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు విద్య, ఉద్యోగ, రాజకీయపరంగా రెండు బిల్లులు చేసి 9 వ షెడ్యూలో చేర్చడానికి కేంద్ర ప్రభు త్వానికి పంపిస్తే ఏడు నెలలుగా పెండింగ్‌లో ఉందని. బీసీ లపై చిన్న చూపు చూస్తే రాబోయే ఎన్నికలలో తీవ్రమైన పరిణామాలు ఎదుర్కొంటారని హెచ్చరిం చారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు అవిశెట్టి అవిలిమల్లు, కలిమెల నర్సయ్య, ఎడ్ల నరేష్, పోచం సోమయ్య, బుర్ర శ్రీను, బయ్యని పిచ్చయ్య, మోత్కూర్ బ్రహ్మచారి, గనగాని నర్సింహ, జంగ శ్రీను, పొన్నబోయిన రమేష్, బయ్యని రాజు, సజ్జనం మనోహర్, బొమ్మగాని ఉప్పలయ్య, మర్రి అనిల్, పర్రెపాటి యుగేందర్, పోచం కన్నయ్య, బైరు సత్య నారాయణ, బోయిని ఉప్పలయ్య, తాడూరి లక్ష్మీ నర్సయ్య, బొల్లిపెల్లి వీరేష్, గుండు వెంకట నర్సు, కూరపాటి రాములు, పెండం వెంకటేష్, దామరోజు సత్యనారాయణ, కారుపోతుల శ్రీను, లెంకల వేణు, బీసు మధు, మర్రి ఆనందం,అనిల్, మెంట నగేష్,అన్నెపు నర్సిం హ, అన్నెపు సత్యనారాయణ, అన్నందాసు విద్యాసాగర్ పాల్గొన్నారు.

# రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా ధాన్యం సేకరించాలి



బీబీనగర్,మేజర్,న్యూస్ః రైతులకు ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోళు జరిగేలా చూడాలని ఎమ్మెల్యే కుంభ అనిల్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు.గురువారం మండలంలోని రాఘవపురం, చిన్నరావులపల్లి గ్రామాల్లోని కొనుగోలు కేంద్రాలను సందర్శించారు.కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యాన్ని పరిశీలించి కొనుగోల ప్రక్రియ గురించి రైతులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు తగిన సౌకర్యాలు కల్పించాలని, సేకరించిన ధాన్యాన్ని మిల్లులకు తరలించే ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు.రైతులు ఎలాంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదని చివరి గింజ వరకు ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి,జిల్లా నాయకులు పొట్టోళ్ల శ్యామ్ గౌడ్,పిఏసిఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ రెడ్డి,వైస్ చైర్మన్ గడ్డం బాలకృష్ణ గౌడ్,మండల అధ్యక్షుడు సత్తిరెడ్డి, నాయకులు బెజ్జం శ్రీనివాస్,పంజాల శ్రీనివాస్ గౌడ్,రక్తాని కృష్ణ, చంద్రయ్య ,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలి



**మునుగోడు,మేజర్ న్యూస్:** ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలనీ నల్గొండ జిల్లా డిఆర్డిఏ పీడీ శేఖర్ రెడ్డి అన్నారు.మండలంలోని బీరేల్లి గూడెం గ్రామంలో ఐకెపి అధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గురువారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. రైతులు కొనుగోలు కేంద్రాలకు తేమ శాతం 17 లోపు వచ్చే విధంగా ఉండే విధంగా ఆర బెట్టుకొని తీసుకోనీ రావాలని తెలిపారు.తేమ శాతం చూసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు మిల్లులకు తలించాలనిసిబ్బందినీ ఆదేశించారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం ధాన్యం నిల్వ, రవాణా, చెల్లింపుల ప్రక్రియలు వేగంగా పూర్తిచేయాలని ఆదేశించారు. ఆయన వెంట ఏపీఎం గోసుల భాస్కర్,వ్యవసాయ విస్తరణ అధికారీ మధగోని నరసింహ గౌడ్,వెలుగు సీసీయాదగిరి సిఆర్పీ దీపిక,దాసరి ఊర్మిళ ఉన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలకు సొంత భవనం నిర్మించాలి




**తిరుమలగిరి మేజర్ న్యూస్:**రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలలు, కళాశాలలు యూనివర్సిటీలలోనెలకొన్న విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని ప్రోగ్రెసివ్ స్టూడెంట్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఆవుల నాగరాజు డిమాండ్ చేశారు. తిరుమలగిరి మండల కేంద్రంలో పి.ఎస్.యు కార్యాలయంలో సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగం పట్ల తీవ్ర నిర్లక్ష్యం వహిస్తుందన్నారు. మండల కేంద్రంలో ఉన్నటువంటి ప్రభుత్వ జూనియర్ కళాశాలకు సొంతభవనం లేక వసతులు లేమితో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే ప్రభుత్వ జూనియర్ కళాశాలకు సొంత భవనం నిర్మించాలన్నారు. ప్రస్తుతం ఉన్న కోర్సులతో పాటు వృత్తి విద్యా కోర్సులను ప్రవేశపెట్టాలన్నారు. కళాశాలకు అనుబంధంగా విద్యార్థినీ,విద్యార్థులకు ఉచిత హాస్టళ్ళు నిర్మించాలి. మూసి వేసిన బాలుర ఎస్సీ హాస్టల్ ను తిరిగి కొనసాగించాలన్నారు. . స్థానిక ఎమ్మెల్యే ఇచ్చిన హామీ మేరకు పాలిటెక్నిక్ కళాశాలను అప్గ్రేడ్ చేస్తూ ఇంజనీరింగ్ కళాశాలగా మార్చాలన్నారు. ఈ కార్యక్రమంలో హరీష్, నవీన్, అజయ్, మదన్, మానస, వైష్ణవి, సంతోష్, ఆకాష్, తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులకు శుభాకాంక్షలు



**చింతపల్లి, మేజర్ న్యూస్ః**హైదరాబాద్ ఈదులకంటి రాంరెడ్డి పంక్షన్ హాల్ లో చింతపల్లి గ్రామానికి చెందిన ఓరుగంటి .యాదయ్య కుమారుడి వివాహ వేడుక లో నల్లగొండ జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ స్టాండింగ్ కమిటీ మాజీ ఛైర్మన్, చింతపల్లి మాజీ జడ్పీటిసి కంకణాల .ప్రవీణ వెంకట్ రెడ్డి దంపతులు పాల్గొని నూతన వధూవరులను శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో కేతావత్. భిల్యా నాయక్ ,కే. వెంకటయ్య, అంకం. శీను, కొప్పుల. రాములు, పి.మల్లేష్, ఖాలేద్, కృష్ణయ్యఉన్నారు.

## నూతన వధూవరులకు శుభాకాంక్షలు



**వలిగొండ, మేజర్ న్యూస్ః**మండల కేంద్రానికి చెందిన హై స్కూల్ మార్నింగ్ వాకర్స్ ఉపాధ్యక్షులు మైసొల్ల శ్రీకాంత్ శ్రీనిధి వివాహం ఇబ్రహీంపట్నం రాయపోలు గ్రామంలోని శ్రీలక్ష్మి ఫంక్షన్ హాల్లో జరిగినవివాహవేడుకలకు వలిగొండ హై స్కూల్ మార్నింగ్ వాకర్స్ సభ్యులు పాల్గొని నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు.ు బచ్చు శ్రీనివాస్, గౌరవ అధ్యక్షులు ఉప్పునూతల సత్యం, ప్రధాన కార్యదర్శిలు పోలే పాక బిక్షపతి నాగెల్లి వలి, డాక్టర్ వెంకటేష్, ఐటిపాముల రవీంద్ర, ఎడవల్లి అనిల్, మామిళ్ల రత్నయ్య, పబ్బుస్వామి, మొహమ్మద్ జాంగిర్, బాలరాజు, అశోక్, పాల్గొన్నారు.

## 1200 పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలు



**చింతలపాలెం, మేజర్ న్యూస్ :**చింతలపాలెం మండలంలోని దొండపాడు, గాంధీనగర్ తండాలలో పశు సంరక్షణ చర్యలను బలోపేతం చేయడానికి జిల్లా పశువైద్య, పశుసంవర్ధక శాఖ అధికారి డా. దామచర్ల శ్రీనివాసరావు మండలంలో సిబ్బంది కొరత ఉండడంతో అనంతగిరి, కోదాడ మండలాల నుండి అదనపు పశువైద్య సిబ్బందిని తీసుకొచ్చి ప్రత్యేక టీకా బృందాలను ఏర్పాటు చేశారు.ఈ బృందాల ద్వారా సుమారు 1200 పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు.ఈ కార్యక్రమాన్ని జిల్లా అధికారి ఆకస్మికంగా పరిశీలించి టీకా ప్రక్రియ, పశువుల ఆరోగ్య పరిస్థితులు, సిబ్బంది పనితీరును సమీక్షించారు. అలాగే నాటుకోళ్ల పెంపకాన్ని తక్కువ ఖర్చుతో, లాభదాయకంగా నిర్వహించడానికి అవసరమైన సూచనలు రైతులకు అందించారు.ఈ కార్యక్రమంలో పశువైద్యులు డా. భూక్యా మధు, సిబ్బంది శేషగిరి, సాయికృష్ణ, చిరంజీవి, శ్రీను, శరత్, హుస్సేన్, ప్రసాద్, భాస్కర్, కరుణ్, సైదేశ్వర్‌రావు, వీరారెడ్డి, నాగుల్ మీర, రైతులు మల్లెల వెంకటరెడ్డి, మధిర సత్యనారాయణ రెడ్డి, సత్యం, వీర్రాజు, సైదులు పాల్గొన్నారు.

## గణపవరంలో అందెశ్రీ సంతాప సభ



**కోదాడ, మేజర్ న్యూస్ః** కోదాడ మండలంలోనిగణపవరం గ్రామ శాఖ ఆధ్వర్యంలో ప్రముఖ కవి రచయిత అందె శ్రీ సంతాప సభ ను గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన కోదాడ కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు. ఇర్ల సీతా రామి రెడ్డి తో పాటు పలువురు అందెశ్రీ చిత్రపటానికి నివాళులర్పించి మౌనం పాటించారు. అనంతరం అనంతరంమాట్లాడుతూ అందెశ్రీ తెలంగాణ రాష్ట్ర మల్లి దశ ఉద్యమం లోచురుగ్గా పాల్గొని అనేక పాటలు రచించి ఉద్యమానికి ఊపిరి పోసారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం విజ్ఞప్తి మేరకు తెలంగాణ గేయాన్ని అద్భుతంగా రచించి తెలంగాణ ప్రజలకు అందించిన ఘనత అందే శ్రీ అన్నారు. అంతటి మహా కవి రచయిత ఆకస్మిక మరణం తెలంగాణ రాష్ట్రానికి తీరని లోటన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు జాబి శెట్టి నాగప్రసాద్, గ్రామ శాఖ ఉపాధ్యక్షులుబండి చిన కోటయ్య, బల్గురి దుర్గయ్య, గ్రంథాలయ చైర్మన్ వట్టికూటి వెంకటేశ్వర్లు, కొండ నరసింహారావు, పిడమర్తి బుచ్చాలు, సంపటం శ్రీను, కొండ ధన మూర్తి,బండి సత్యం, గురవయ్య, వెంకటేశ్వర్లు, వట్టే వెంకన్న, గోపిరెడ్డి, గోపయ్య, నరేష్, గ్రామపంచాయతీ సిబ్బంది. తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

## స్వర్ణ గిరి దివ్య క్షేత్రంలో స్వామివారికి తిరుప్పావడ



భువనగిరి ప్రతినిధి, మేజర్ న్యూస్ః స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో కలియుగ ప్రత్యక్ష దైవమైన స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామివారి దివ్య క్షేత్రంలో సకల ప్రాణకోటికి ఆహార కొరత లేకుండా ఉండడం స్వామివారికి జరిపే అన్నకుటోత్సవాన్నే తిరుప్పావడ అంటారు.ప్రతి గురువారం నైవేద్య సమయంలో తిరుప్పావడ నిర్వహించడంజరుగుతుంది అప్పుడు సుమారు 450 కిలోల అన్నప్రసాదాన్ని లడ్డు వడ స్వామివారికి నైవేద్యంగా వేదమంత్రోచరణాలతో అర్పించి కర్పూర మంగళ హారతులు సమర్పిస్తారు. అనంతరం స్వామివారి నిత్య కళ్యాణం అంగరంగ వైభవంగా అర్చక స్వాములు నిర్వహించారు ఈ కళ్యాణ మహొత్సవాన్ని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కనులారా తిలకించారు గురువారం కూడా స్వర్ణ గిరి శ్రీ వెంకటేశ్వర స్వామిని పలువురు ప్రముఖులు భక్తులు దర్శించుకున్నారు.

## సమగ్ర శిక్ష ఉద్యోగుల తొలగింపు ఉత్తర్వులను వెనక్కి తీసుకోవాలి



**తిరుమలగిరి మేజర్ న్యూస్:**సమగ్ర శిక్ష ఉద్యోగుల తొలగింపు ఉత్తర్వులను వెనక్కి తీసుకోవాలని సమగ్ర శిక్ష తిరుమలగిరి మండల అధ్యక్షులు గొడుగు సోమేశ్వర్ డిమాండ్ చేశారు.అనంతరం భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు.నాగర్‌కర్నూల్ జిల్లా పెద్దకొత్తపల్లి మండలంలో పాఠ్యపుస్తకాలు తరలించే క్రమంలో జరిగిన దురదృష్టకర సంఘటనలో విద్యార్థులు గాయపడిన విషయాన్ని కారణంగా చూపుతూ, ఎంఐఎస్ కోఆర్డినేటర్, కంప్యూటర్ ఆపరేటర్, సీఆర్పీ లను టర్మినేట్ చేయడం తీవ్రంగా ఖండిస్తున్నాం అని తిరుమలగిరి మండల సమగ్ర శిక్ష ఉద్యగులు తెలిపారు. ఈ ప్రమాదానికి కారణం అయినా వారిని కాకుండా పైఅధికారి ఆదేశం పాటించి పుస్తకాలు ఇచ్చిన వారిని గత దశాబ్ద కాలంగా తక్కువ వేతనాలతోనూ, అంకిత భావంతోనూ సేవలందిస్తున్న సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ ఉద్యోగులపై ఇలాంటి చర్యలు నిరుత్సాహపరుస్తాయని తెలిపారు. పై అధికారులు నిజానిజాలను వెలికితీసి సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో, తిరుమలగిరి మండల సమగ్ర శిక్ష ఉద్యోగులు సత్యనారాయణ, నరేష్, సోమేశ్, శ్యామ్, వాణిపాల్గొన్నారు.

# వేధింపులపై ధైర్యంగా ఫిర్యాదు చేయాలి

**సూర్యాపేట ప్రతినిధి, మేజర్ న్యూస్:**
వేధింపులకు, దాడులకు గురవుతున్న బాలలకు, మహిళలకు నైతికపరమైన, సామాజిక పరమైన భద్రత, భరోసా, ధైర్యం కల్పించడమే జిల్లా షీ టీమ్స్, పోలీస్ భరోసా సెంటర్స్ లక్ష్యమని ఎస్పీ నరసింహ అన్నారు. జిల్లా కేంద్రంలో జాతీయ రహదారి వెంట గల పోలీస్ మహిళా భరోసా సెంటర్, జిల్లా షీ టీమ్స్ కార్యాలయాలను గురువారం సందర్శించి రికార్డ్స్ ను పరిశీలించారు. మహిళా, పిల్లల రక్షణ చట్టాలు, శిక్షల అమలు గురించి ప్రజలకు వివరించాలని భరోసా సెంటర్, షీ టీమ్స్ సిబ్బందిని ఎస్పీ ఈ సందర్భంగా ఆదేశించారు. మహిళల, పిల్లల రక్షణ పట్ల తీసుకుంటున్న చర్యలు, కౌన్సిలింగ్ నిర్వహణ,అవగాహన కార్యక్రమాల నిర్వహణ ను పరిశీలించి సిబ్బందికి సలహాలు సూచనలు అందించారు. వేదింపులు, అత్యాచారం, నిరాదరణకు గురైన బాధిత మహిళలకు, పిల్లలకు ఒకే చోట న్యాయపరమైన, వైద్యం పరమైన సదుపాయాలు, సామాజికభద్రత, నైతిక భద్రత, మానసికధైర్యం, అవసరమైన వారికి చదువు ఇలా అన్ని సౌకర్యాలు ఒకే చోట కల్పిస్తూ, బాధితులకు మనోధైర్యం కల్పించే విధంగా రాష్ట్ర పోలీసు మహిళ అండ్ చెల్డ్ వెల్ఫేర్ అధ్వర్యంలో జిల్లా బరోసా సెంటర్ ను ఏర్పాటు చేయడం జరిగిందాన్నారు. వేదింపులపై ధైర్యంగా పిర్యాధు చేయాలని కోరారు. మహిళల, బాలల రక్షణలో చట్టాలు బలోపేతం చేయబడ్డాయన్నారు ఎవరైనా వేదింపులు, లైంగిక దాడులకు పాల్పడితే జైలుశిక్షలు తప్పవుఅని హెచ్చరించారు.పిల్లలపై లైంగికదాడులు పోక్సో చట్టం కేసుల్లో జీవితకాలం శిక్షలు పడుతున్నాయన్నారు . సాంకేతికత ఆధారాలతో నాణ్యమైన దర్యాప్తును చేస్తున్నాము, ఫాస్ట్ ట్రాక్ లో మాదిరిగా నేరాల్లో త్వరగా శిక్షలు అమలైయ్యేలా పోలీసు శాఖ పని చేస్తుందన్నారు.దాడులకు, వేదింపులకు గురౌతున్న బాలలపట్ల, మహిళలపట్ల మానవతాదృక్పదంతో పనిచేయాలి, వారికి సామాజిక అభద్రతా భావం ఏర్పడకుండా ధైర్యం కల్పించాలి, ఎప్పటికప్పుడు న్యాయ సహాయం అందించి వైద్యం, మానసిక ధైర్యం కల్పించాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా విద్యాసంస్థల్లో, పట్టణాలు, కాలనీలలో భద్రత చట్టాల అమలు గురించి, పోలీసు శాఖ తీసుకుంటున్న చర్యల గురించి, అపరిచిత వ్యక్తుల ప్రవర్తన, గుడ్ టచ్ - బ్యాడ్ టచ్ ల గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. రద్ది ప్రాంతాల్లో ఆకతాయిలపై నిగా ఉంచాలి, విద్యాసంస్థల్లో కమిటీలు ఏర్పాటు చేయాలి ఎలాంటి సమస్య వచ్చిన, వేదింపులు జరిగిన సమాచారం వచ్చేలా నిఘా ఉంచాలని ఆదేశించారు. భరోసా సెంటర్ మహిళా ఏఎస్ఐ సైదావి, బారోసా సెంటర్, షీ టీమ్స్ సిబ్బంది ఉన్నారు.




## మర్రిగూడలో జోరుగా కల్తీ లిక్కర్..!
### సిండికేట్‌గా ఏర్పడి కోట్ల రూపాయలు దోపిడీ
### ఇటువైపు చూడని ఎక్సైజ్ శాఖ



**మర్రిగూడ, మేజర్ న్యూస్:** మందుబాబులు తస్మాత్ జాగ్రత్త ఆదమరిస్తే అంతే సంగతులు. మండలంలో జోరుగా కల్తీ లిక్కర్ తాండవిస్తోంది. ఎక్కడపడితే అక్కడ అవినీతి కల్తీకి తెరలేపుతూ ప్రజల జీవితాలతో చెలగాడమాడుతున్నారు ఈ కేటుగాళ్లు. మండలంలో ఇష్టం వచ్చినట్టు బెల్టు షాపులకు పర్మిషన్ ఇచ్చి వైన్ షాపులో దొరకని మద్యం బెల్టు షాపులకి  సప్లై చేస్తూ దీపం ఉండగానే ఇల్లు చక్కబెడుతూ లక్షల రూపాయలు వెనకేసుకుంటున్నారు. కల్తీ లిక్కర్ అని తెలియక మందుబాబులు మద్యాన్ని సేవిస్తూ మెల్ల మెల్లగా కాలేయ సంబంధిత వ్యాధితో బాధపడుతూ ఆస్పత్రి పాలవుతున్నారు. వైన్స్ టెండర్ దక్కించుకుంటే చాలు కోటి రూపాయలు మీ సొత్తు అయినట్టే. నిజమైన నిక్కసి మద్యం అమ్మకాలు జరిపితే ఈ కోటి రూపాయలు ఎందుకు ఇవ్వాలి.? ఇలా ప్రజల జీవితాలతో చెలగాటమాడే లిక్కర్ మాఫియా యజమానులకు ప్రభుత్వం సరైన బుద్ధి చెప్పాలని పరువులు డిమాండ్ చేస్తున్నారు. అసలు లాభాలే లేవంటూ బుకాయించే వైన్ షాప్ యజమానులు వైన్స్ టెండర్ దక్కించుకున్న వ్యక్తి దగ్గరికి వెళ్లి కోట్ల రూపాయలు ఆఫర్ చేస్తుండడంలో ఆంతర్యం ఏంటని మందుబాబులు గుర్తించనంత కాలం కల్తీ లిక్కర్ మాఫియా మండలాన్ని ఏలుతూనే ఉంటది. మద్యం దుకాణాల్లో దొరకని బ్రాండ్లు బెల్ట్ షాపులకు ఎలా సప్లై అవుతుంది. ప్రజల ప్రాణాలతో చెలగాటమాడే ఈ లిక్కర్ కల్తీ రాజులను మందు బాబులే సరైన బుద్ధి చెప్పాలంటున్నారు మేధావి వర్గం. వైన్స్ దుకాణాలు దక్కించుకున్న యజమానులు సిండికేట్ గా మారి కల్తీ లిక్కర్ వ్యాపారానికి తెర లేపుతూ కోట్ల రూపాయలకు పడగలెత్తుతున్నారు. ఇప్పటికైనా అలర్ట్ అయి కల్తీ మద్యానికి దూరంగా ఉందాం.

## ఉత్సాహంగా ఘనంగా
## సర్దార్ @150 యూనిట్ మార్చ్




**సూర్యాపేట ప్రతినిధి, మేజర్ న్యూస్:** జాతీయ సమైక్యత, దేశభక్తి ని పెంపొందించడం, ప్రత్యేకించి జాతిని ఏకీకృతం చేయడంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ పాత్ర మరువలేనిదిఎంపీ, రాజ్యసభ  సభ్యులు  కే దేవ్ సిన్హా జ్వాల  అన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వ జయంతిని పురస్కరించుకొనిగురువారం సూర్యాపేట జిల్లా కేంద్రం లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం లోఏర్పాటు చేసిన "సర్దార్ ఏ150 యూనిట్ మార్చ్" ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన పటేల్ చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ స్ఫూర్తితో జాతి నిర్మాణంలో యువతను ప్రోత్సహించడం, యువత ఆలోచనలను ఆచరణలోపెట్టి దేశ అభివృద్ధికి కృషి చేయాలని  పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో  అదనపు కలెక్టర్ కే సీతారామారావు, సూర్యాపేట ఆర్డీవో వేణు మాధవ్,  డీఎస్పీ ప్రసన్నకుమార్, జిల్లా క్రీడల యువజన శాఖ అధికారి వెంకట్ రెడ్డి,  తహసీల్దార్ కృష్ణయ్య, యూత్ కో-ఆర్డినేటర్ రాజేష్, జిల్లా ఇంటర్మీడి యట్ విద్యాధికారి, విద్యార్థులు, యువకులు తపాల్గొన్నారు.

## టిస్ యుటిఫ్  త్రిపురారం మండల కమిటీ ఎన్నిక





**త్రిపురారం, మేజర్ న్యూస్:**త్రిపురారం మండల మహాసభ ఎన్నికలు నిన్న మిర్యాలగూడలోని టీచర్స్ భవన్ లో అంగరంగ వైభవంగా జరిగాయి.ఈ కార్యక్రమంలో అధ్యక్షులుగా కట్ల మధుసూదన్,ప్రధాన కార్యదర్శిగా జొన్నలగడ్డ సైదులు,ఉపాధ్యక్షులుగా అర్వెనబోయిన వెంకన్న,దుస్సా మహేశ్వరి, కోశాధికారిగా ఏ దశరథ, ఎఫ్ డబ్ల్యూ ఎఫ్ కన్వీనర్ గా లావుడి హరి ను ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి జి నాగమణి, జిల్లా అధ్యక్షులు బక్కా శ్రీనివాస చారి,జిల్లా కార్యదర్శులు శ్రీనివాస్ రెడ్డి,చిన్న వెంకన్న,గుండా వేదశ్రీ,సీనియర్ నాయకులు నర్సరాజు,వెంకట్ రెడ్డి, హనుమా నాయక్,అంజి బాబు,శివ శంకర్, దేవరకొండ సైదులు,మడుపు శ్రీనివాస్, మోతిలాల్ గారు, ఇనైతుల్లా ఉపాధ్యాయులు,వివిధ మండలాల అధ్యక్షులు, కార్యదర్శులు పాల్గొనడం జరిగింది.

## కాంగ్రెస్,బిజెపి పార్టీల ఎంపీలు రాజీనామా చేయాలి

**తిరుమలగిరి మేజర్ న్యూస్:**




తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ బిజెపి ఎంపీలు 42 శాతం రిజర్వేషన్ల కోసం తక్షణమే రాజీనామా చేయాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తన్నీరు రామ్ ప్రభు డిమాండ్ చేశారు. విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాలలో 42 శాతం రిజర్వేషన్లు రాజ్యాంగ సవరణ చేసి తొమ్మిదవ షెడ్యూల్లో చర్చి చట్టబద్ధత కల్పించాలని, రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలపై ఒత్తిడి పెంచడానికి తెలంగాణ రాష్ట్ర బీసీ జేఏసీ పిలుపు మేరకు తిరుమలగిరి మండల కేంద్రంలో బీసీ జెఎసి ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిబాపూలే, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చౌరస్తా వద్ద బీసీల ధర్మ పోరాట దీక్ష నిర్వహించారు.  ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాలలో 42 శాతం రిజర్వేషన్లు చట్టబద్ధంగా అమలు కావాలంటే రాష్ట్ర ప్రభుత్వం ప్రధానమంత్రితో అపాయింట్మెంట్ తీసుకొని రాష్ట్రంలోఉన్న ప్రజా సంఘాలతో, వివిధ రాజకీయ పార్టీలతో అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లి కేంద్రం తో చర్చలు జరపి ఒత్తిడి తేవడమే కాకుండా జాతీయస్థాయిలో ఇండియా కూటమిలోని ముఖ్యమైన పార్టీల వ్యవస్థాపక అధ్యక్షులతో మాట్లాడి పార్లమెంటులో రిజర్వేషన్లపై కొట్లాడాలని సూచించారు. 42 శాతం రిజర్వేషన్లు చట్టబద్ధత చెందాలంటే  రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఎంపీలు, బిజెపి పార్టీ ఎంపీలు రాజీనామా చేస్తే కేంద్ర ప్రభుత్వంలో అలజడి మొదలవుతుందని తద్వారా 50% సీలింగ్ పై పునః సమీక్ష జరిపి రాజ్యాంగ సవరణచేసి  రిజర్వేషన్లు చట్టబద్ధంగా కేంద్ర ప్రభుత్వం  కల్పిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిసి నాయకులు మాజీఎంపిపిలు కొత్తగట్టు మల్లయ్య, కోమ్మినేని సతీష్ కుమార్, చేను శ్రీనివాస్, మెల్కాపురి శ్రీకాంత్ గౌడ్, గిలకత్తుల రాము గౌడ్, అలకుంట్ల బాలకృష్ణ,వంగరి బ్రహ్మం, చింతకింది సోమనారాయణ, అలకుంట్ల బాలకృష్ణ, పులిమామిడి సోమయ్య, పసునూరి శ్రీనివాస్, దుస్సా రామ్మూర్తి, కాశీం, చాంద్ పాషా,బిసి నాయకులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజనం పరిశీలన

**చింతలపాలెం, మేజర్ న్యూస్:**



చింతలపాలెం మండలంలోని దొండపాడు గ్రామపంచాయతీ పరిధిలో హై స్కూల్ ప్రాంగణంలో జరుగుతున్న అంగన్‌వాడి భవన నిర్మాణ పనులు, అలాగే పాఠశాలలో అమల్లో ఉన్న మధ్యాహ్నం భోజన పథకాన్ని ఎంపీడీవో రాంచందర్ రావు పరిశీలించారు. నిర్మాణ పనుల పురోగతి, నాణ్యత, విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజన వసతులు వంటి అంశాలను సమగ్రంగా పరిశీలించి సంబంధిత విభాగ సిబ్బందికి సూచనలు జారీ చేశారు.ఈ పరిశీలన కార్యక్రమంలో ఎంపీఓ భూపాల్ రెడ్డి, హెడ్మాస్టర్ సత్తి రెడ్డి, పంచాయతీ కార్యదర్శి సైదులు మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## సిఐటియు జిల్లా మహాసభలు జయప్రదం చేయండి

**నడిగూడెం మేజర్ న్యూస్ :**




ఈ నెల 24 25 తేదీలలో సూర్యాపేటలో జరుగు  సిఐటియు జిల్లా 4 వ మహాసభలను  విజయవంతం చేయాలని  సూర్యాపేట జిల్లా సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎం రాంబాబు కార్మికులకు పిలుపునిచ్చారు. గురువారం నడిగూడెం మండల కేంద్రంలో  జరిగిన కార్మికుల సమావేశంలో ఆయన పాల్గొని మాటాడుతూమహాసభల విజయవంతనికి  ప్రతి కార్మికుడు తరలిరావాలని  కోరారు. సమావేశం  అనంతరం సిఐటియు మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండల కన్వీనర్‌గా మల్లెల వెంకన్న,కో కన్వీనర్ గా చిమట నాగరాజు, సభ్యులుగా  కాంపాటి ఉపేందర్, కె. భద్రయ్య, సిహెచ్. నాగరాజు, షేక్ సుభాని లను ఏకగ్రీవంగా ఎన్నిక చేశారు.

# అంతర్ జిల్లా దొంగల ముఠాను అరెస్టు

## వివరాలు వెల్లడించిన దేవరకొండ ఎఎస్పి. మౌనిక
## లక్షా 20వేల నగదు, , ఐదు సెల్ ఫోన్లు ,3 కార్లు సీజ్
## వీరు 30కి పైగా నేరాలలో నిందితులు



**చింతపల్లి మేజర్ న్యూస్:** ఖరీదైన కార్లలో రాత్రి సమయాలలో మేకల దొంగతనాలకు పాల్పడుతున్న అంతర్ జిల్లా దొంగల ముఠాను అరెస్టు చేసిన చింతపల్లి పోలీసులు పట్టుకున్నారు. వారిని దేవరకొండ ఏఎస్పీ .మౌనిక మీడియాముందు ప్రవేశపెట్టారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గురువారం తెల్లవారుజామున చింతపల్లి పోలీస్ వారు చింతపల్లి క్రాస్ రోడ్ వద్ద వాహనతనిఖీ చేపడుతున్న సమయంలో పోలీసులను చూసి ఒక స్కార్పియో కారు వాహనం వారి నుండి తప్పించుకొని పోవడానికి ప్రయత్నించగా వెంటనే చింతపల్లి పోలీస్ వారు అట్టి వాహనాన్ని పట్టుబడించి అందులో (03) మగవారు, (02) మహిళా ఉన్నారు. వారిని మా వద్ద ఉన్న ఫింగర్ ప్రింట్ స్కానర్ తో చెక్ చేయగా వారిపై గతంలో మేకల దొంగతనం కేసులు ఉన్నట్టు తేలింది. వెంటనే అదుపులోకి తీసుకొని విచారించగా వారి పేర్లు 1) అమ్మలూరి విజయ ప్రసాద్ 2) దాసర్ల వినోద్ కుమార్ 3) గుంజ కార్తీక్ ఏ చిన్న 4) సంపంగి శారద 5) అమ్మలూరి నందిని ఏ బేబీ, వీరి పైన గతంలో నల్గొండ రూరల్ పిఎస్, కనగల్, చండూర్, విజయపురి, నార్కట్పల్లి, నల్గొండ 2 టౌన్, మర్రిగూడ, దేవరకొండ,శాలిగౌరారం, నాంపల్లి, మునుగోడు, చింతపల్లి పిఎస్‌లలో మేకల దొంగతనాల నేరాలలో నిందితులు. వీరు గతంలో జైలుకు వెళ్ళినా బైలు పై వచ్చిన ప్రవర్తన మార్చుకోకుండా తిరిగి నేరాలు చేస్తున్నారు. వీరు గ్యాంగులుగా ఏర్పడి పగటి పూట రెక్కి నిర్వహించి రాత్రి సమయాలలో ఖరీదైన కార్లలో వచ్చి మేకలను కార్లలో వేసుకొని మేకల దొంగతనాలకు పాల్పడుతుంటారు. పవీరు దొంగలించిన మేకలను సంతలలో గుర్తు తెలియని వ్యక్తులకు అమ్మి వచ్చిన డబ్బుతో జల్సాలు చేసుకుంటారు.ఇట్టి నేరాలలో సంబంధించి నిందితుల నుండి లక్ష ఇరవై వేల రూపాయల నగదు , 36 లక్షలు విలువచేసే మూడు ఖరీదైన కార్లను సీజ్ స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. దొంగల ముఠాలోని ఇద్దరు సభ్యులు సంపంగి .వెంకటేష్ , శబరిష్ పరారీలో ఉన్నట్టు పోలీసులు తెలిపారు. దొంగలను పట్టుకున్న నాంపల్లి సిఐ .రాజు, చింతపల్లి ఎస్సై. రామ్మూర్తి, చింతపల్లి సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ సైదులు, కానిస్టేబుల్స్ చరణ్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, విజయ్ హోంగార్డులు శేఖర్ సిబ్బం దిని జిల్లా ఎస్.పి. ప్రత్యేకంగా అభినందించి దేవరకొండ ఏఎస్పీ రివార్డును అందజేశారు.

## నాణ్యమైన విద్య మా లక్ష్యం
## మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



**చింతలపాలెం, మేజర్ న్యూస్:** చింతలపాలెం మండల కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో (ఎం.పి.పి.ఎస్) "ది మెటల్ పౌడర్ కంపెనీ లిమిటెడ్" సంస్థ కార్పొరేట్ సామాజిక బాధ్యత (సిఎస్ఆర్) నిధులతో నిర్మించిన నూతన తరగతి గదులు, వంటశాలను రాష్ట్ర నీటిపారుదల , పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఉత్తంకుమార్ రెడ్డి బుధవారం ఘనంగా ప్రారంభించారు.సంస్థ సిఎస్ఆర్ నిధుల నుంచి తరగతి గదుల నిర్మాణానికి రూ.48,91,718లు, వంటశాల నిర్మాణానికి రూ.15,15,622లు, మొత్తం రూ.64,07,340 వ్యయంతో నిర్మాణ పనులు పూర్తి చేసినట్లు మెపో్క కంపెనీ ప్రతినిధులు తెలిపారు.తరువాత జరిగిన సభలో మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులకునాణ్యమైన విద్యా వాతావరణం కల్పించడంలో ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. సామాజిక బాధ్యతలో భాగంగా కార్పొరేట్ సంస్థలు విద్యా రంగానికి సహకరించడం అభినందనీయమని తెలిపారు. పాఠశాల అభివృద్ధికి మరిన్ని చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాసులు, తాసిల్దార్ సురేందర్ రెడ్డి, ఎంపీడీవో రామచంద్రరావు, ఎం.పి.ఓ భూపాల్ రెడ్డి,ఎంఈఓ శ్రీనివాసు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మధుసూదన్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు నరాల కోండారెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అరుణ్ కుమార్ దేశ్ముఖ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నందిరెడ్డి ఇంద్రారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మోర్తాల సీతరెడ్డి ది మెటల్ పౌడర్ కంపెనీ లిమిటెడ్ ప్రతినిధులు, దీపక్, రమేష్,ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## ఉచిత చేప పిల్లల విడుదల



**నేరేడుచర్ల, మేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా చెరువులలో ఉచిత చేప పిల్లలను పంపిణీ చేస్తున్న సందర్భంగా గురువారం నేరేడుచర్ల మండలం పెంచికల్‌దిన్నెచెరువులో జిల్లా మత్స్యశాఖ అధికారి నాగులు చెరువులోకి ఉచిత చేప పిల్లలను వదిలారు. కార్యక్రమంలో ఎంపీడీవో సోమ సుందర్ రెడ్డి, జిల్లా మత్స్య శాఖ ఉద్యోగులు రోజా,సుమలత,సతీష్, ప్రంచాయతీ కార్యదర్శి పొలిశెట్టి శ్రీనివాస్, గ్రామస్తులు పెరుగు నాగరాజు,సిద్దపంగ సైదులు, పెండెం హరిబాబు, మర్రి నాగేశ్వరరావు, అల్వాల శ్రీధర్, సొసైటీ సభ్యులు సిరికొండ నాగయ్య, యామగాని లచ్చయ్య, సిరికొండ మట్టయ్య, ఇంజమూరి వెంక టయ్య యామగాని రాంబాబు, గుడు గుంట్ల లింగ య్య, రాచూరి నాగేశ్వరరావు, కుక్కడపు రామారావు, కుక్కడపు ఉషీ,యామగాని నరేష్, చిలకరాజు శ్రీను, జాను, షేక్ మల్సూర్, పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరి పరిస్థితి విషమం

**మునగాల, మేజర్ న్యూస్:** మునగాల మండలం పరిధిలో ఆకుపాముల గ్రామ శివారులోని కోళ్ల ఫామ్ వద్ద జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం గురువారం రాత్రి చోటు చేసుకుంది . సూర్యాపేట వైపు నుండి కోదాడ వైపు వెళ్తున్న డీసీఎంను క్రాస్ చేస్తు అదుపుతప్పి వెనుక నుండి ద్విచక్ర వాహనం ఢీకొట్టడంతో ద్విచక్ర వాహనంపై ఉన్న ఇద్దరు వ్యక్తుల సిరాజు, సైదా యొక్క పరిస్థితి విషమంగా ఉందని స్థానికులు తెలిపారు. విషయం తెలుసుకున్న మునగాల పోలీస్ స్టేషన్ సిబ్బంది హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని క్షతగాత్రులను 108 సహాయంతో కోదాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కోసం ఖమ్మం తరలించినట్లు సమాచారం. క్షతగాత్రులు కోదాడమండలం తమ్మర గ్రామానికి చెందినవారుగా సమాచారం.

## స్వచ్ఛంద సంస్థ సేవలు అభినందనీయం
## తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత

**నార్కట్ పల్లి, మేజర్ న్యూస్ :** నేస్తం స్వచ్ఛంద సంస్థ చేస్తున్న సేవలు అభినందనీయమని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. బుధవారం రాత్రి నల్గొండ నుండి హైదరాబాదుకు వెళుతున్న మార్గమధ్యలో నార్కెట్ పల్లి లోని టీజీ లింగం గౌడ్ నేస్తం స్వచ్ఛంద సంస్థ ఏర్పాటుచేసిన ఎగ్జిబిషన్ను తిలకించి అభినందించారు. నిరంతరం పేద విద్యార్థుల కోసం సర్వీస్ చేస్తున్న టీజీ లీనం గౌడ్ మార్గం యువత నడిపిస్తే అన్ని వర్గాల వారికి చదు వుకునే అవకాశం ఉంటుందని అన్నారు. నేస్తం స్వచ్ఛంద సేవా సంస్థ విజిటర్ బుక్‌లో కెందుకోరాసిఆశీర్వదిస్తూ అభినందించారు.అదేవిధంగా కుటుంబ సభ్యులతో మాట్లాడారు. గదిలో ఏర్పాటుచేసిన ఎగ్జిబిషన్ ని ప్రారంభించారు.రానున్న రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాల్ని నిర్వహించాలని ఆమె సూచించారు. అనంతరం స్థానిక విలేకరులను గర్దాసు వెంకటేశ్వర్లు. పసునూరి చంద్రశేఖర్. బాసిటి శ్రీనివాసులు శాలువాతో సత్కరించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో రామకోటి సందీప్. తేజసిగ సంతోష్.చంద్రశేఖర్. నడిపెల్లి రమేష్ యాదవ్. కొయ్యాడ కేశవులు సాలమ్మ. తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన
## ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి



**మర్రిగూడ ,మేజర్ న్యూస్:** మండలంలోని తమ్మడపల్లి గ్రామానికి చెందిన మాజీ తాజా సర్పంచ్ కొట్టం మాధవి రమేష్ దంపతులకు కుమారుడి వివాహం మాల్ కేంద్రంలోని సాయి గార్డెన్లో అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు రాందాస్ శ్రీనివాస్, నాంపల్లి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెన్నమనేని రవీందర్ రావు, మాజీ జెడ్పిటిసి పాశం సురేందర్ రెడ్డి, మర్రిగూడ మాజీ సర్పంచ్ మాసా నీలిమ చంద్రశేఖర్, పాల్వాయి అనిల్ రెడ్డి, మాల్ మార్కెట్ వైస్ చైర్మన్ నక్క శ్రీనివాస్, మర్రిగూడ మాజీ ఎంపిటిసి వెంకటంపేట బాలయ్య, దండేటికార్ అనసూయ అంజయ్య హాజరయ్యారు.

## విద్యార్థులకు ప్రతిభా పరీక్షలు

**హాలియా , మేజర్ న్యూస్:** అనుముల హాలియా మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యాచారం కాంప్లెక్స్ స్థాయి ప్రాథమిక పాఠశాలల విద్యార్థినివిద్యార్థులకు జాతీయబాలల దినోత్సవం సందర్భంగా ప్రతిభా పరీక్షతో పాటు వివిధ రకాల ఆటల పోటీల నిర్వహణ కార్యక్రమం కాంప్లెక్స్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ నాగిరెడ్డి ఆధ్వర్యంలో ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక మండల ఎం ఈ ఓ కృష్ణమూర్తి, హాజరై జాతీయ బాలల దినోత్సవం సందర్భంగా నిర్వహించే కాం్ప్లెక్స్ పాఠశాల ఈ పోటీలలో విద్యార్థిని విద్యార్థులు అందరూ పాల్గొని ప్రతిభ ను ప్రదర్శించాలన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నాగిరెడ్డి పాల్గొన్నారు.

## ఎక్స్‌రే స్క్రీనింగ్ సాధారణ ప్రజలకు
## చేరేలా చర్యలు తీసుకోవాలి

**మునుగోడు,మేజర్ న్యూస్:** ఏఐ ఆధారిత మొబైల్ ఎక్స్‌రే స్క్రీనింగ్ సాధారణ ప్రజలకు చేరేలా చర్యలు తీసుకోవాలనీ జిల్లా వైద్యాధికారి పుట్ల శ్రీనివాస్ సిబ్బందికి సూచించారు.గురువారంమునుగోడు పీహెచ్‌సీలో ఆవరణలో నిర్వహిస్తున్న ఏఐ (కృత్రిమ మేధస్సు) ఆధారిత మొబైల్ ఎక్స్‌రే స్క్రీనింగ్ శిబిరాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా శిబిరంలో మొత్తం 48 మంది ప్రజలకు స్క్రీనింగ్ నిర్వహించినట్లు అధికారులు తెలిపారు.అనంతరం ఆయన మాట్లాడుతూ, ప్రమాదానికి లోనయ్యే వర్గాలు మరియు లక్ష్య జనాభాను చురుకుగా శిబిరానికి రప్పించి, ఈ కార్యక్రమం ద్వారా కలిగే ప్రయోజనాలు సాధారణ ప్రజలకు చేరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఆయన వెంట జిల్లా క్షయ నియంత్రణ అధికారి డాక్టర్ కల్యాణ్ చక్రవర్తి, శేఖర్ రెడ్డి ,మండల వైద్యాధికారిణి నర్మద, హెల్త్ సూపర్వైజర్ లు నిర్మలా మేరీ, అశ్వాక్ ,వైద్య సిబ్బంది, ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## గంజాయి సేవిస్తున్న వ్యక్తులు అరెస్ట్

**త్రిపురారం, మేజర్ న్యూస్:** త్రిపురారం పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎస్ ఐ కే నరేష్ ఆధ్వర్యంలో గంజాయి సేవిస్తున్నటువంటి వ్యక్తులు అరెస్టు చేయడం జరిగింది. మిర్యాలగూడకు వెళ్లే రోడ్డుపై గల రైస్ మిల్లు వెనుక గంగమ్మ గుడి ప్రక్కన, కొంతమంది అనుమానాస్పద వ్యక్తులు గంజాయి సేవిస్తున్నారని సమాచారం బట్టి,త్రిపురారం పోలీస్ స్టేషన్‌కు చెందిన వుమెన్ హోంగార్డ్ ఆఫీసర్ కవిత పోలీస్ స్టేషన్ డ్రైవర్ చాంద్ పాషా లు నమ్మదగిన సమాచారాన్ని సమయానికి అందించి,గంజాయి కేసును చేదించడంలో కీలకపాత్ర పోషించారు.వారి ప్రతిభను,విధి నిబద్ధతను గుర్తించి, మిర్యాలగూడ డీఎస్పీ శ్రీ రాజశేఖర్ రాజు మిర్యాలగూడ డీఎస్పీ కార్యాలయంలో వారిని అభినందిస్తూ రివార్డు అందజేశారు.

## శ్రీ సాయి హాస్పిటల్ పై ఎస్ఓటి రైడ్స్

**యాదగిరిగుట్ట, మేజర్ న్యూస్:**

యాదగిరిగుట్ట లోని గాంధీ నగర్ వద్ద గల శ్రీసాయి హాస్పిటల్ పై గురువారం రైడ్ చేసిన ఎస్వోటి పోలీసులు హాస్పిటల్ లో వైద్య చేస్తున్న సుదర్శన్ రెడ్డి అనే వ్యక్తిని అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్ తరలింపు ఎలాంటి డాక్టర్ సర్టిఫికెట్ లేకుండా ఆర్ఎంపీ డాక్టర్ని అని చెప్పుకుంటూ అక్రమంగా ఆసుపత్రి నడుపుతు ఎస్వోటి పోలీసులకు పట్టుబడినట్టు తెలిపిన యాదగిరిగుట్ట పోలీసులు.కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రయాణ సమయంలో కూలీలు జాగ్రత్తగా ఉండాలి

**హుజూర్ నగర్ టౌన్, మేజర్ న్యూస్:** పోలీసు ప్రజా భరోసా కార్యక్రమంలో భాగంగా హుజూర్నగర్ పట్టణంలో ఎఫ్.సి.ఐ గోదాం వద్ద కూలీలకు, ప్రయాణికు లకు రోడ్డు భద్రత పై ఇన్స్పెక్టర్ చరమందరాజు, ఎస్ఐ మోహన్ బాబు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. రోడ్డు ప్రమాదాలు సంభవించకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను అవగాహన కల్పించారు. రోడ్డు ప్రమాదంలో కుటుంబ పెద్ద చనిపోతే కుటుంబం రోడ్డు పడుతుంది చైతన్యపరిచారు. ఆటోవాలాలు పరిమితికి మించి ప్రయాణికులను రవాణా చేయవద్దని ప్రమాదాల బారిన పడవద్దు అని కోరారు. వ్యవసాయ పనులకు వెళ్లే కూలీలు రైతులు ప్రయాణ సమయంలో వాహనాలను నెమ్మదిగా నడపాలని అన్నారు, కూలీలు గూడ్స్ వాహనాలపై ట్రాక్టర్స్, బొలెరోలలో కూలీలు ప్రయాణాలు చేయవద్దని సిఐ కోరారు. సురక్షితంగా గమ్యం చేరుకోవాలని సూచించారు.